నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం
మార్కాపురం
బాపట్ల
మంగళవారం 6 జనవరి 2026 పేజీలు 8



## జగనన్న లేఅవుట్‌లో
# పొగాకు సాగు

### 14 ఎకరాల స్థలాన్ని ఆక్రమించి దర్జాగా కబ్జా

### చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు

### కబ్జాకు గురికావడం వాస్తవం: తహసీల్దార్ మధుసూదన్

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరంలోని వెంగముక్కపాలెం సమీపంలో ఉన్న జగనన్న లే అవుట్‌లో స్థలం కబ్జాకు గురైంది. ఏకంగా 14 ఎకరాల స్థలాన్ని ఆక్రమించి కొంతమంది వ్యక్తులు పొగాకు సాగు చేశారు. దాదాపు నాలుగైదు నెలలుగా ఈతతంగం జరుగుతున్నా రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారు. పేదలకు పట్టాలు ఇచ్చేందుకు గత ప్రభుత్వ హయంలో రైతుల నుంచి సేకరించిన భూమి ఇది. ప్రభుత్వం రైతుల నుంచి కొనుగోలు చేసి పేదలకు పట్టాలిచ్చిన లే అవుట్‌ను కొంతమంది ప్రయివేటు మిగతా 6లో

# రిమ్స్‌ను మరింతగా అభివృద్ధి చేస్తాం

- అన్ని వసతులు, సౌకర్యాలు కల్పిస్తాం
- ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి
- ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే దామచర్ల
- పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి: కలెక్టర్ పి.రాజాబాబు




ఒంగోలు, మేజర్‌న్యూస్ : రిమ్స్ హాస్పిటల్‌లో మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అన్నారు. సోమవారం స్థానిక రిమ్స్ హాస్పిటల్‌లో హాస్పిటల్ అభివృద్ధి సొసైటీ కమిటీ సమావేశం జరిగింది. సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రిమ్స్ హాస్పిటల్ ఔట్ పేషంట్ల శాతం పెరిగిందని, ప్రజలు హాస్పిటల్‌కి వచ్చే వారికి నాణ్యమైన వైద్యసేవలు అందించాలని ఆయన చెప్పారు. రిమ్స్ హాస్పిటల్‌లో పారిశుద్ధ్య కార్యక్ర మాలుముమ్మరంగా చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. రిమ్స్ హాస్పిటల్‌కు తాగునీరు అందించడానికి కొత్త పైప్‌లైన్లు ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలుతయారు చేయాలనిఆయన అధికారులను ఆదేశించారు. రిమ్స్ హాస్పిటల్‌లో ఉన్న ఆపరేషన్ థియేటర్లకు మరమ్మతులు చేపట్టి పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకు రావాలని ఆయన చెప్పారు. రిమ్స్ హాస్పటల్ డంపింగ్ యార్డ్ నుండి ప్రతిరోజు చెత్తను తరలించడానికి ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేయాలని ఆయన అధికారులకు చెప్పారు. రిమ్స్ హాస్పిటల్‌లో ప్రాంగణంలో ఉన్న అంతర్గత డ్రైనేజీలను పరిశుభ్రం చేయాలని అధికారులకు సూచించారు. రిమ్స్ వైద్య కళాశాల నర్సింగ్ విద్యార్థులకు ప్రభుత్వ మంజూరు చేసిన వసతి భవనాన్ని త్వరితగతి న పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రస్తుతం రిమ్స్ హాస్పిటల్‌లో ఉన్న నర్సింగ్ విద్యార్థులకు హాస్టల్ వసతిని తాత్కాలికంగా మార్చడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చూడాలని ఆయన అధికారులకు చెప్పారు. రిమ్స్ హాస్పటల్లో వినియోగించని వెంటిలేటర్లను ఏరియా హాస్పిటల్స్‌కు ప్రాథమిక ఆసుపత్రులకు తరలించాలని ఆయన చెప్పారు. వైద్య సిబ్బందికిశిక్షణ ఇచ్చి అవసరమైన చోటుకు సిబ్బందిని నియ మించాలని ఆయన చెప్పారు. కొత్తగా నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ బ్లాక్‌లో రెండవ లిఫ్ట్ ఏర్పాటు మిగతా 6లో

# గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### ప్రతి గ్రామానికి లక్ష నుండి 2 లక్షలు మంజూరు చేస్తాం

### 'స్వచ్ఛ సంక్రాంతి - స్వచ్ఛ పంచాయతీ' సభలో ఎమ్మెల్యే దామచర్ల



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని స్వాతంత్ర సమరయోధుల భవనంలో స్వచ్ఛ సంక్రాంతి – స్వచ్ఛ పంచాయితీ 2026 గ్రామసభ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని దామచర్ల మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. కొత్తపట్నం మండలాన్ని పరిశుభ్రంగా చూడడమే ధ్యేయమని తెలియజేశారు. కొత్తపట్నంలో అన్న ట్యాంకు చెరువులో జంగిల్ క్లియరెన్స్ చేశామని, డిడి కాలనీ, డీటీ కాలనీ, సాకిరేవు కాలనీలలో స్మశానాల ప్రహరీ గోడ, కంచను ఏర్పాటు వేయడం జరిగిందని తెలియజేశారు. బోర్వెల్స్ ద్వారా మంచినీరు కొరత లేకుండా చేశామని స్మశానానికి గ్రావెల్ రోడ్లు ఏర్పాటు చేశామని బైనీయుడు దరువు ఆరామక్షేత్రం ఏర్పాటు చేయడం జరిగిందని గ్రామస్తులు అభి వృద్ధిని తెలియజేశారు. 57 లక్షలతో వాటర్ సమస్య కొత్తపట్నానికి పూర్తిస్థాయిలో పరిష్కారం చేస్తామని, కరెంటు రెవెన్యూ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని ఆయన దృష్టికి తీసుకెళ్లగా ఈ సమస్యను పరిష్కారం చేస్తామని తెలియ జేశారు. ప్రతి గ్రామానికి లక్ష నుండి రెండు లక్షలు స్వచ్ఛకు ఏర్పాటు చేస్తామని, దాని ద్వారా గ్రామాల్లో బ్లీచింగ్ లైటింగ్ చెత్త సమస్య లేకుండా చూడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీకృష్ణ ఏపీడి సుబ్బారావు, సర్పంచ్ మాకాను శ్రావణి, ఏపిఎం ప్రసాద్ ఏపీఓ నాగరాజు, టిడిపి నాయకులు డి. శ్రీను, బలగానీ వెంకటేశ్వర్లు, గేనంసుబ్బారావు, రామచంద్ర గౌడ్, పిన్ని దేవప్రసాద్, సింగిరి శీను, శివ, మూగా పోలేరాజు, తదితరులు పాల్గొన్నారు.



## స్పీడ్ ఆఫ్ డూయింగ్ గవర్నెన్స్‌లో
# పట్టుకొమ్మలుగా నిలవాలి

### సీఎం చంద్రబాబుతో కలిసి స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు శాఖ నూతన క్యాలెండర్ ఆవిష్కరణలో మంత్రి డాక్టర్ స్వామి

**సూర్యప్రతినిధి, ఒంగోలు**

స్పీడ్ ఆఫ్ డూయింగ్ గవర్నెన్స్ వ్యవస్థలో స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యాలయాలు పట్టుకొమ్మలుగా నిలవాలని ఆ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం వెలగపూడి సచివాలయంలోని ఆర్టీజీఎస్ కార్యాలయంలో సీఎం చంద్రబాబుతో కలిసి మంత్రి స్వామి స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు శాఖ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లా డుతూ స్పీడ్ ఆఫ్ డూయింగ్ గవర్నెన్స్ వ్యవస్థలో స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యాలయాలు పట్టుకొమ్మలుగా నిలవాలని చెప్పారు. సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు వ్యవస్థలో వినూత్న మార్పులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. జిల్లా, డివిజన్, మండల, స్థాయిల్లో మూడంచెల వ్యవస్థ తీసుకొచ్చామని, ఉద్యోగులందరికీ బదిలీలు, పదోన్నతుల కల్పనకు చర్యలు చేపట్టామన్నారు. ఉద్యోగులు అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని మంత్రి స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్, డైరెక్టర్ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అద్దంకి వైద్య ఆరోగ్య శాఖకు
# రూ.10.94 కోట్లు మంజూరు

### నూతన భవనాల నిర్మాణానికి రూ.7.92 కోట్లు

### నిలిచిపోయిన పాత భవనాల పూర్తికి రూ.3.02 కోట్లు

### విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



అద్దంకి, మేజర్‌న్యూస్: రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేక కృషితో నియోజకవర్గంలో వైద్య సేవలను బలోపేతం చేసేందుకు భారీగా నిధులు మంజూరయ్యాయి. గ్రామీణ ప్రాంత పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో, మొత్తం రూ. 10.94 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. నియోజకవర్గంలోని మొత్తం 22 భవనాలకు ఒక్కొక్కటి రూ. 36 లక్షల అంచనా వ్యయంతో 7.92 కోట్లు మంజూరయ్యాయి. పాత భవనాల నిర్మాణానికి రూ.3.02 కోట్లు మంజూరయ్యాయి.



8 లో...

### అభివృద్ధి, సంక్షేమం గడపగడపకు అందిస్తా: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# బిఆర్‌కె న్యూస్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు





చీరాల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా చీరాల పట్టణంలో బి.ఆర్.కే న్యూస్ ఛానల్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు.చీరాల పట్టణం లోని పేరాల పోలేరమ్మ తల్లి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన ఈ పోటీలను ముఖ్యఅతిథిగా హాజరైనశాసన సభ్యులు మద్దులూరి మాల కొండయ్య చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ పోటీలకు మహిళల నుంచి విశేష స్పందన లభిం చింది. ఈ పోటీల్లో సుమారు వంద మందికి పైగా మహిళలు పాల్గొని రంగురంగుల హరివిల్లులు, సంప్రదాయ బొమ్మలు, పండుగకు ప్రత్యేకమైన డిజైన్లతోసంక్రాంతి శోభను ఉట్టిపడేలా ముగ్గులను తీర్చిదిద్దారు.ఆలయ పరిసరాలు రంగుల ముగ్గుల తో కళకళలాడుతూ పండుగ వాతావరణాన్ని తలపించాయి. ఈ ముగ్గుల పోటీల్లో మొదటి విజేత గా నిలిచిన మహిళకు బహుమతిగా టీవీని బి.ఆర్.కే న్యూస్ అందజేసింది అదేవిధంగా ద్వితీయ, తృతీయ బహుమతులుకూడా విజేతలకు ప్రదానం చేశారు. అంతేకాకుండా, పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు ఒక చీరను బహుమతిగా అందించి ప్రోత్సహించారు. సంక్రాంతి పండుగను మహిళల భాగస్వామ్యంతో మరింత ఘనంగా నిర్వహించాలనే ఉద్దేశంతో ఈ ముగ్గుల పోటీలు ఏర్పాటు చేసినందుకు బి.ఆర్.కే న్యూస్ యాజమా న్యానికి, రిపోర్టర్లకు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి అతి ధులుగా చీరాల ఒకటవ పట్టణ సీఐ సుబ్బారావు, టీడీపీ పట్టణ అధ్యక్షులు దోగుపర్తి వెంకటసురేష్, ఏఎంసి చైర్మన్ కౌతరపు జనార్దన్,గౌతమి విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ ఎం.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## కారంచేడులో పిజిఆర్ఎస్ రెవెన్యూ క్లినిక్

కారంచేడు, మేజర్‌న్యూస్: భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహిస్తుందని తహశీల్దార్ నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా కారంచేడు తహశీల్దార్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే లో భాగంగా రెవిన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించారు. పట్టాదారు పాస్ పుస్తకం భూ రికార్డులు, అడంగల్ సవరణలు, రీ సర్వే, ఆన్లైన్ అప్డేట్ కాకపోవడం వంటి 14 రకాల సమస్యలకు ప్రత్యేక టేబుల్ లను ఏర్పాటు చేశారు. సమస్యలను నేరుగా తెలుసుకొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. రెవెన్యూ క్లినిక్ ద్వారా భూ సమస్యల పరిష్కారం పారదర్శకంగా మారుతోందని తహశీల్దార్ నాగరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో డిటి అనిత, ఆర్ ఐ జగదీష్ వీఆర్వోలు వీఆర్ఏలు రెవెన్యూ సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## కట్టమల్లేశ్వరస్వామి ఆలయంలో చోరీ

కారంచేడు, మేజర్‌న్యూస్: కారంచేడు గ్రామంలోని శ్రీ గంగా భ్రమరాంబ సమేత కట్టమల్లేశ్వర స్వామి దేవస్థానంలో చోరీ జరిగింది. ఆలయ అర్చక స్వామి కారంచేటి భద్రయ్య తెలిపిన వివరాల మేరకు సోమవారం ఉదయం తెల్లవారుజామునే రోజులాగా ఆలయానికి రాగా రాత్రి తాళం వేసిన ఆలయం తలుపులు గడి పెట్టి ఉండటంతో అనుమానం కలిగిందని తప్పనిసరి పరిస్థితుల్లో తలుపులు తీయగా స్వామివారి నాగాభరణం, అమ్మవారి వెండి కిరీటం, చెవులు చోరీకి గురైనట్లు గుర్తించినట్లు తెలిపారు. సుమారు వీటి విలువ 10 లక్షల రూపాయలు ఉంటుందని అన్నారు. చోరీ ఘటనపై ఆలయ ధర్మకర్తలకు సమాచారం అందించినట్లు తెలిపారు. ఘటనపై పోలీసులు దర్యాప్తును ప్రారంభించారు. నేరాలను అరికట్టేందుకు దేవాలయాల నందు సీసీ_మెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రభుత్వం, అధికారులు చెబుతున్నప్పటికీ ఆలయం నందు సీసీ_మెరాలు లేకపోవడంతో భద్రతా లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

## త్వరలో పంచకర్మ సేవలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ప్రభుత్వం అందిస్తున్న ఆయుర్వేదం, యోగా సేవలను ప్రజలు ఉపయోగి ంచుకోవాలని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వైద్యాధికారి డాక్టర్ పాతూరి సిద్దార్ధ అన్నారు. కర్లపాలెం మండలం పేరలి వైద్యశాలలో జరిగిన సమావేశంలో సిద్దార్ధ మాట్లాడుతూ పేరలి ప్రభుత్వ వైద్యశాలలో ప్రతిరోజు వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు.అదే విధంగా యోగాసనాలు నేర్పించడానికి ఇద్దరు యోగా ఉపాధ్యాయులు కూడా ఉన్నారన్నారు.త్వరలో ప్రభుత్వం పంచ కర్మ సేవలను అందించను ందన్నారు.ఆయుర్వేద మందులను వైద్యులు సూచించిన విధంగా వడాల న్నారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



## వీఆర్వోల సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాస్

పర్చూరు, మేజర్‌న్యూస్: పర్చూరు మండల వీఆర్వోల సంఘం అధ్య క్షుడిగా యార్లగడ్డ శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం జరిగిన మండల వీఆర్వోల సమావేశంలో. అధ్యక్షుడిగా యార్లగడ్డ శ్రీనివాస రావు. ఉపాధ్యక్షుడిగా. ముత్యాల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి మేరీగ కవిత, ట్రెజరర్ షేక్ హుస్సేన్ , ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు శ్రీనివాసరావు వీఆర్వోలకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన సంఘం సభ్యులు. తాసిల్దార్ బ్రహ్మయ్య కార్యాలయం సిబ్బంది. అభినందనలు తెలిపారు.

## ఆర్టీసీ డిపోను సందర్శించిన నెల్లూరు రీజియన్ చైర్మన్



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి ఆర్టీసీ డిపోను నెల్లూరు రీజియన్ చైర్మన్ సన్నాఫ్ రెడ సురేష్ రెడ్డి సోమవారం సందర్శించారు. పల్నాడు జిల్లా నరసరావుపేట లో జరిగే పార్టీ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వెళ్లి వస్తు అద్దంకి డిపో సదర్శించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ఃస్త్రీశక్తిః పథకంతో తమపై మరింత బాధ్యత పెరిగింది అన్నారు. ప్రయాణ సాంద్రత 74 నుం టచి నూరుశాతానికి చేరుకుందన్నారు. రీజియన్ పరిధిలోని మొత్తం 27 డిపోల్లో ప్రస్తు తం 23 డిపోల్లో చెత్తకుండీలు ఇతర శానిటేష న్సామాగ్రి అందించామన్నారు. ఇప్పటి వరకు బాపట్ల జిల్లాలో ఉన్న అద్దంకి, చీరాల, బాపట్ల, రేపల్లె డిపోలలో త్వరలో వీటిని ఏర్పాటు చేస్తామన్నారు. కేవలం ట్కిట్కలెక్షన్ తో పాటు కార్గో సేవల ద్వారా అదనపు ఆదాయం సాధిస్తు న్నామన్నారు. రాష్ట్ర విభజన సమయ ంలో 16 కోట్లుగా ఉన్న ఆదాయం ప్రస్తుతం 200 కోట్లకు చేరిందన్నారు. సామాజిక బాధ్యతలో భాగంగా కొంతమంది పారిశ్రామిక వేత్తల సహకారంతో ఆర్టీసీ డిపోల్లో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తు న్నామన్నారు. గతంలో ఎపుడూ లేనివిధంగా ఆర్టీసీలో పదోన్నతులు కల్పించామని, 1300 ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టబోతునట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ బెల్లం రామ్మోహన్ రావుతో కలసి గ్యారేజిలో పని చేసే సిబ్బందిని సత్కరించారు. ఆర్టీసీలోని పారిశుధ్య కార్మికులకు యూనిఫామ్, స్వెటర్ అందించారు. కార్యక్రమంలో సీ.ఆర్.సీ. కొండలు, తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ ఆన్స్ లేడీస్ హాస్టల్ మెస్ ప్రారంభం



వేటపాలెం, మేజర్‌న్యూస్ : సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కళాశాల, చీరాలలోని మహిళల వసతి గృహంలో నూతనంగా నిర్మించిన భోజనశాల భవనాన్ని చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య సోమవారం ప్రారంభించారు. ఈ విష యాన్ని కళాశాల కార్యదర్శి వనమా రామకృ ష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాల కొండయ్య మాట్లా డుతూ జిల్లాలోని ప్రముఖ ఇంజినీరింగ్ కళాశా లల్లో సెయింట్ ఆన్స్ కళాశాల ఒకటిగా గుర్తిం పు పొందిందని అన్నారు. కళాశాల విద్యార్థులు విద్య, క్రీడలు తదితర రంగాల్లో ప్రతిభ కనబ రచడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యానికి ఆయన అభినం దనలు తెలిపారు.అనంతరం కళాశాల 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెం డర్, డైరీలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనం తరం ఎమ్మెల్యే మాలకొండయ్యను, ఆయన సతీమణిని కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల ఉపా ధ్యక్షుడు బి. ఫణి రాజు, పరిపాలనా అధికారి ఆర్.వి. రమణమూర్తి, డా. సి. సుబ్బారావు, గుర్తింపు విభాగ డైరెక్టర్, వివిధ విభాగా ధిప తులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండలంలో స్వచ్ఛ గ్రామం-స్వచ్ఛ సంక్రాంతి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండ లం టలోని పలు గ్రామాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామం కార్యక్రమం మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.అజిత అన్ని గ్రామాల్లో నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.అజిత మాట్లాడుతూ గ్రామాన్ని ఎల్లప్పుడు శు భ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత, ప్లాస్టిక్ వాడకం తగ్గించి పర్యావరణాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జడ్పిటిసి సభ్యులు మారశీ వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రతి కుటుంబం కనీసం ఒక్క మొక్కనైనా నాటాలి అని, తాగునీటిని వృధా చేయకూడదు అని ఇది ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారు. ఇందులో భాగంగా యువతకు నైపుణ్య అభివృద్ధి కోసం శిక్షణ ,ప్రైవేట్ - ప్రభుత్వ రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పిం చ టబడతాయి అని తెలియజేశారు. కార్యక్ర మంలో మహిళా సమైక్య అధ్యక్షురాలు ఎం.సు జా, తాళ్లూరు గ్రామ పార్టీ అధ్యక్షుడు వెంకా రెడ్డి, అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## పెద్ద పుల్లయ్యకు నివాళి

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని గోగులదీన్నే గ్రామంలో కూకట్లపల్లి పెద్ద పుల్లయ్య(82) మృతి చెందగా విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు పెద్ద పుల్లయ్య పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## జాతీయస్థాయి షూటింగ్ పోటీలకు అనురాధ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఇటీ వల జరిగిన రాష్ట్రస్థాయి షూటింగ్ లో బాపట్ల జిల్లా నుండి జాతీయ స్థాయి షూటింగ్ పోటీలకు పిట్టు అనురాధ రెడ్డికి ఎంపిక అయ్యిం దని రాష్ట్ర షూటింగ్ బాల్ సెలక్షన్ కమిటీ సెక్రటరీ చీరాల నిర్మల తెలిపినారు . జనవరి 8 నుండి 10 వరకు మహారాష్ట్రలోని సోలాపూర్ లో జరగను న్న ఈ జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు బాపట్ల జిల్లా నుంచి పిట్టు అనురాధ రెడ్డి పాల్గొంటారని తెలియజేశారు.



## ప్రతి గ్రామానికి అభివృద్ధి ప్రతి పౌరుడికి అవకాశాలు

పీసీపల్లి, మేజర్‌న్యూస్: గ్రామాల అభివృద్ధి మా ప్రధాన లక్ష్యం ప్రతి ఇంటికి అవసరమైన సౌకర్యాలు చేరాలి ప్రతి పౌరుడు జీవనోన్నతి పొందాలి అని తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి అన్నారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల ప్రకారం సోమవారం మండలంలోని బొట్ల గూడూరులో గ్రామాభివృద్ధి పథకం సభ గ్రామ సర్పంచి ఎర్రగోళ్ల బాల అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి కృష్ణమూర్తి, ఏపీవో మాల్యాద్రి, వెలుగు సిసి శ్రీను, కోటపాటి రాజా, ఫీల్డ్ అసిస్టెంట్ ఆవుల నరసింహం, సచివాలయ సిబ్బంది, అంగనవాడి సిబ్బంది పాల్గొన్నారు.

# పొదిలి యువకుడికి అరుదైన గౌరవం



పొదిలి, మేజర్‌న్యూస్: గుంటూరు నగర శివార్లలోని శ్రీ సత్యసాయి స్పిరిచువల్ సిటీ ప్రాంగణంలో ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగిన 3వ ప్రపంచ తెలుగు మహాసభలు ముగిశాయి. ఈ మహాసభల ముగింపు వేడుకల్లో భాగంగా సోమవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యఅతిథిగా హాజరై భాషాభిమానులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ ప్రతిష్టాత్మక వేదికపై నిర్వహించిన పాడనా తెలుగు పాట కార్యక్రమంలో మార్కాపురం జిల్లా పొదిలి వాస్తవ్యులు బండి అశోక్ తన గాత్ర మాధుర్యంతో సభికులను మంత్రముగ్ధులను చేశారు. ఆయన ఆలపించిన రెండు తెలుగు పాటలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యమంత్రి సమక్షంలో, దేశ విదేశాల నుంచి విచ్చేసిన ప్రముఖుల మధ్య బండి అశోక్ ప్రదర్శన ఇవ్వడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బండి అశోక్ ప్రతిభను గుర్తించి ఆంధ్ర సారస్వత పరిషత్ ప్రతినిధులు ఆయనను ఘనంగా సన్మానించారు. పరిషత్ సమన్వయకర్తలు రెడ్డప్ప, రాజు మరియు అమ్మ పండు చేతుల మీదుగా అశోక్ బండి మెడల్ మరియు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు డా. గజల్ శ్రీనివాస్, ఇతర ప్రముఖులు మరియు భారీ సంఖ్యలో తెలుగు భాషాభిమానులు పాల్గొన్నారు. ప్రపంచ స్థాయి వేదికపై పొదిలి యువకుడు తన ప్రతిభను చాటడం పట్ల పలువురు అభినందనలు తెలియజేస్తున్నారు.



## జిల్లా పోలీసు 'మీకోసం'కు 93 ఫిర్యాదులు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పీ రమణ కుమార్, పోలీస్ అధికారులు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీకోసంలో 93అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదులను పోలీస్ అధికారులు స్వీకరించి వారితో మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి సవివరంగా అడిగి తెలుసుకున్నారు. అందిన ప్రతి పిర్యాదుపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వర పరిష్కారం కల్పిస్తామని బాధితులకు భరోసా కల్పించారు. కార్యక్రమంలో గుడ్లూరు సీఐ జి.మంగారావు, అద్దంకి రూరల్ ఐ. మల్లికార్జున్ రావు, పిసిఆర్ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్, ప్యానెల్ అడ్వొకేట్ బి.బాలాజీ సింగ్, సమస్యల పరిష్కార వేదిక ఎస్సై జనార్ధన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన డిపిఓ కార్యాలయం ప్రారంభం



సూర్యప్రతినిధి మార్కాపురం: మార్కాపురం జిల్లాలోని నూతన డిపిఓ కార్యాలయం ప్రారంభోత్సవంలో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, ఎర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు మార్కాపురం మండల పరిషత్ అధ్యక్షులు బండి లక్ష్మి దేవి కృష్ణారెడ్డి, ఎంపీడీవో బాల చెన్నయ్య డిప్యూటీ ఎంపీడీవో స్వర్ణలత, పరిపాలన అధికారి వై.భాగ్యవతి, కార్యాలయ సిబ్బంది, టిడిపి కూటమి నాయకులు పాల్గొన్నారు.

## యువత ధైర్యం, ప్రతిభ చూపించాలి



పీసీపల్లి, మేజర్‌న్యూస్: క్రీడలు కేవలం ఆనందం కాదు యువతలో ధైర్యం, ప్రతిభ చూపించాలి సీఐ మాకినేని శ్రీనివాసరావు, పువ్వాడి వెంకటేశ్వర్లు, యారవ రమా శ్రీనివాస్, బొల్లా నరసింహారావు అన్నారు. సోమవారం మండలంలోని గ్రామంలోని దూబగుంట గ్రామంలో త్రిబుల్ ఐటీ నిర్మాణం కొరకు సీఎం నారా చంద్రబాబు నాయుడు పైలాన్ ఆవిష్కరించిన ప్రాంగణంలో టిడిపి దూబగుంట గ్రామ కమిటీ అధ్యక్షుడు దయుండే శివశంకర్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతలో ధైర్యం, సామాజిక విలువలను పెంపొందించడంలో మూలస్తంభం అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అద్దుసుమల్లి ప్రభాకర్ చౌదరి, పోతురాజు వెంకట్రావు, కొండిశెట్టి రమణయ్య, కావేరి రసూల్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించి క్షేమంగా ఇంటికి చేరండి

### దర్శి ఆర్టీవో రవికుమార్



పొదిలి, మేజర్‌న్యూస్: రహదారి నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని దర్శి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ హెచ్చరించారు. 37వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా సోమవారం స్థానిక మార్కాపురం అడ్డరోడ్డు వద్ద ద్విచక్ర వాహనదారుల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమం మరియు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీవో రవికుమార్ మాట్లాడుతూ పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి వాహనదారులు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. వాహనానికి సంబంధించిన డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ , ఇన్సూరెన్స్ వంటి పత్రాలు చెల్లుబాటులో ఉండాలని, తనిఖీల సమయంలో వాటిని చూపించాలని సూచించారు.రాంగ్ డైరెక్షన్‌లో వాహనాలు నడపడం ఆత్మహత్యతో సమానమని, ఎల్లప్పుడూ ట్రాఫిక్ నియమాలను అనుసరించి సరైన మార్గంలోనే ప్రయాణించాలని తెలిపారు.కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది మరియు పోలీసులు పాల్గొని వాహనదారులకు అవగాహన కల్పించారు.

# పారదర్శకంగా రీసర్వే పూర్తి చేయాలి: తహసీల్దార్



బల్లికురవ, మేజర్‌న్యూస్: ప్రభుత్వం రైతన్నలకు వెన్ను దన్నుగా నిలిచేందుకు పారదర్శకంగా రిసర్వే పూర్తి చేసి పాసు పుస్తకాలను రైతులకు ఉచితంగా అందజేయడం జరుగుతుందని తాసిల్దార్ రవి నాయక్ అన్నారు. మండలంలోని వైదన గ్రామంలో సోమవారం పాస్ పుస్తకాల పంపిణీలో ఆయన పాల్గొన్నారు. పాసు పుస్తకాలను ఉచితంగా అందజేయడం జరుగు తుందని, ఇందుకోసం ఎవరికీ డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదని ఆయన రైతులకు వివరించారు. ఒకవేళ ఎవరైనా డబ్బులు ఇవ్వమని ఒత్తిడి చేస్తే తనకు నేరుగా ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో 2100మంది రైతులకు నూతన పాస్ పుస్తకాలను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, పోగుల చంద్రశేఖర్, పోగుల కృష్ణ, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మోపాడు రిజర్వాయర్ పనుల పరిశీలన



పీసీపల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని మోపాడు రిజర్వాయర్‌ను ఇరిగేషన్ అధికారులు పరిశీలించారు. వరి సాగు కోసం నీటి సరఫరా వెళుతున్న మోపాడు రిజర్వాయర్‌ను సోమవారం ఇరిగేషన్ అధికారులు పరిశీలన జరిపారు. జైకో నిధులతో నడుస్తున్న నిర్మాణ పనులు, రిజర్వాయి కట్ట కింద వరినాట్ల కోసం తూముల ద్వారా వెళ్తున్న నీటి ప్రవాహాన్ని అధికారులు తనిఖీ చేశారు. రిజర్వాయర్ ఆయకట్ట స్థితులను, పని తీరు అంశాలను పరిశీలించారు. పరిశీలనలో ఇరిగేషన్ ఈఈ శివరాం ప్రసాద్, జెఈ ప్రసాద్, రిజర్వాయర్ చైర్మన్ చుంచు కొండయ్య, రిజర్వాయర్ వైస్ చైర్మన్ మోరుబోయిన నరసింహారావు పాల్గొన్నారు.

## రైలు నుంచి జారిపడి వ్యక్తి మృతి



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని జగ్గం బొట్ల కృష్ణాపురం రైల్వేస్టేషన్ దగ్గర ఓ వ్యక్తి సోమవారం తెల్లవారుజామున రైలు నుంచి జారిపడి మృతి చెందాడు. మృతి చెందిన వ్యక్తి వాస్కోడ గామా నుండి కటక్ రైలులో వెళ్తూ తెల్లవారుజామున జారిపడ్డట్లు సమాచారం. మృతి చెందిన వ్యక్తి పశ్చిమ బెంగాల్ రాష్ట్రం చెందిన షేక్ రఫీ ఫుల్ షేక్ (34) రైల్వే పోలీసులు గుర్తించారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకొని పోస్ట్ మార్టర్ నిమిత్తం కంభం ప్రభుత్వ వైద్యశాల తరలించారు.



## పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని చిన్న బోయలపల్లిలో రాజముద్రతో ఉన్న నూతన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. రైతుల భూమి హక్కులను బలపరచే లక్ష్యంతో ఈ పాసు పుస్తకాలు అందజేశారు. యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు ప్రధాన అతిథిగా పాల్గొన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని హామీఇచ్చారు. ఏఎంసీ చైర్మన్ చేకూరి సుబ్బారావు మాట్లాడుతూ రైతు సంక్షమ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు.మండల అధ్యక్షులు చిట్యాల వెంగళ రెడ్డి గ్రామాభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఎంపీడీవో శ్రీనివాస్ పాసుపుస్తకాల ప్రయోజనాలను రైతులకు వివరించారు. పాసుపుస్తకాలు పొందిన రైతులు సంతోషం వ్యక్తం చేశారు.సర్పంచ్ వెంకట కోటయ్య, తోట మహేష్ నాయుడు, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రవిచంద్రకు ఉత్తమ ప్రసంగ పురస్కారం



సూర్యప్రతినిధి, మార్కాపురం: అమరావతి లోని (గుంటూరు) సత్యసాయి ఆధ్యాత్మిక కేంద్రంలో ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో జరుగుతున్న 3వ ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా 3వ రోజు నిర్వహించిన తెలుగు ఉపాధ్యాయులు - అధ్యాపకుల సదస్సుకు అధ్యక్షత వహించి, మాతృభాషలో విద్యాబోధన - ఆవశ్యకత అనే అంశంపై ప్రసంగించిన పండిత పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బాలికల ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు యం.రవిచంద్రకుమార్‌ని ఉత్తమ ప్రసంగ పురస్కారంతో సత్కరించారు. అధికార భాషా సంఘం అధ్యక్షులు త్రివిక్రమరావు ఈ పురస్కారాన్ని అందజేశారు.రవిచంద్ర మాట్లాడుతూ పాఠశాలస్థాయిలో తప్పనిసరిగా మాతృభాషలోనే విద్యాబోధన జరగాలని, ఉన్నతవిద్యలో కూడా తెలుగును తప్పనిసరిగా చేయాలని పేర్కొన్నారు.ప్రపంచ దేశాలన్నీ వారి వారి మాతృభాషలో విద్యాబోధన చేస్తుంటే, మనం మాత్రం పరభాషా మోజులో కొట్టు మిట్టాడు తుండడం దురదృష్టకరమన్నారు. ఈ సందర్భంగా మాతృ భాషలో విద్యాబోధన - ఆవశ్యకతల గురించి పండిత పరిషత్ ఆధ్వర్యంలో అధికారభాష సంఘం అధ్యక్షులు త్రివిక్రమ రావు ద్వారా ప్రభుత్వానికి ఒక నివేదిక సమర్పించారు.

## చట్టం యథావిధిగా కొనసాగించాలి

పీసీపల్లి, మేజర్‌న్యూస్:మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రాంజీగా మార్చి రెండు పూటల పని రద్దు చేయడం చేయడం పట్ల కూలీలకు పనులు దొరికే అవకాశం ఉండదని సిపిఎం జిల్లా నాయకులు సయ్యద్ హనీఫ్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కొమ్మాలపాటి మాల్యాద్రి అన్నారు.రోజువారి వేతనం 600 రూపాయలు, 200 పని దినాలు, బడ్జెట్‌లో 2 లక్షల కోట్లు కేటాయించి కూలీలను ఆదుకోవాలన్నారు. కేంద్రం 60%, రాష్ట్రం 40% నిధులు సమకూర్చేలా చట్టాన్ని మార్చడం కూలీల హక్కులపై అన్యాయం అని అన్నారు. పామూరు, నుచ్చుపోద, రావిగుంటపల్లి పంచాయతీ కార్యదర్శులకు వినత పత్రాలు అందజేశారు. సిహెచ్ వెంకటేశ్వర్లు, షేక్ మస్తాన్, షేక్ ఇస్మాయిల్, పద్మ, కె.శంకర్ పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## మదురై మీనాక్షి అమ్మవారిని దర్శించుకున్న ఎంపి తెన్నేటి



బాపట్ల, మేజర్‌న్యూస్: కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ పార్లమెంటరీ కమిటీ సమావేశంలో పాల్గొనేందుకు మదురై వెళ్ళిన లోక్ సభ ప్యానల్ స్పీకర్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్, సోమవారం తమిళనాడులోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మదురై మీనాక్ష అమ్మవారిని దర్శిం చు టకున్నారు. మదురై పర్యటనలో భాగంగా, ఆల యా టనికి చేరుకున్న ఎంపీ ఆలయ అధికారులు, అర్చకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన మీనాక్ష అమ్మవారిని, సుందరేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## రంగనాయకస్వామి పాలకమండలి ప్రమాణ స్వీకార మహెూత్సవం

రాచర్ల, మేజర్‌న్యూస్: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన రాచర్ల మండలం, జేపీ చెరువు అటవీ ప్రాంతంలోని శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి వారి ఆలయ నూతన పాలక మండలి ప్రమాణ స్వీకార మహెూత్సవం జేపీ చెరువు గ్రామంలోని రంగస్వామి ఆలయంలో అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని నూతన కమిటీ సభ్యులకు తన శు భాకాంక్షలు తెలియజేశారు. ఆలయ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో ధార్మిక విధి విధానాల నడుమ గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి గారి సమక్షంలో నూతన పాలక మండలి సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. ఆలయ కమిటీ చైర్మన్ సిద్ధం నరసింహులు, సభ్యులుగా పాములూరి వెంకటేశ్వర్లు, తురిమెళ్ల చెన్నమ్మ, నక్క లక్ష్మి, కావలి వెంకటమ్మ, పెరుమాళ్ల చిన్న సుందరయ్య, కరిపిరెడ్డి మల్లేశ్వరి, గౌరీపెద్ది హరికుమార్, తొందమళ్ళ బ్రహ్మయ్య, వేల్పుల నారాయణమ్మ, కొప్పుల నరసింహులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన నెమలిగుండ్ల రంగనాయక స్వామి ఆలయ అభివృద్ధికి నూతన కమిటీ అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అటవీ ప్రాంతంలో ఉన్న ఈ ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వసతులు కల్పించడంలో కమిటీ ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఆలయ పవిత్రతను కాపాడుతూ, ఆధ్యాత్మిక వాతావరణం పెంపొందేలా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ప్రభుత్వం తరపున మరియు ఎమ్మెల్యేగా ఆలయ అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన చైర్మన్ సిద్ధం నరసింహులు మరియు సభ్యులను ఎమ్మెల్యే శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరిం చారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జ్ బెల్లంకొండ సాయిబాబు, రాచర్ల మండల పార్టీ అధ్యక్షులు కటికే యోగానంద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, సొసైటీ బ్యాంకు చైర్మన్ గోపిరెడ్డి జీవన్ రెడ్డి, పార్లమెంట్ నాయకులు అంబవరం శ్రీనివాసరెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు కుప్పా రంగసాయి, మండల నాయకులు, మాజీ సర్పంచ్ దప్పిలి భాస్కర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ ప్రముఖులు, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రజల సూచనలే గ్రామాభివృద్ధికి పునాదులు: ఎరిక్షన్‌బాబు






యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెం పట్టణంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామ పంచాయతీ గ్రామ సభ ఘనంగా నిర్వహించారు. పండుగ తరహాలో, ప్రజల పాల్గొనుటతో జరిగిన ఈ సమావేశంలో గ్రామాభివృద్ధి, శుభ్రత, ప్రభుత్వ పథకాలపై విస్తృత చర్చ జరిగింది. ఈ కార్యక్రమానికి యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గ్రామస్థులు, మహిళాలు,యువత, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో సభ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి అందరి బాధ్యత, పార్టీలకతీతంగా ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలి. శుభ్రత అంటే కేవలం శానిటేషన్ మాత్రమే కాదు అది ఆరోగ్యం, జీవన ప్రమాణాలు,గ్రామ గౌరవానికి ప్రతీక. అందరూ కలిసి పనిచేస్తేనే నిజమైన వికాసిత్ గ్రామాలు నిర్మించవ చ్చు అని అన్నారు. గ్రామాల్లో తీసుకునే అభివృద్ధి నిర్ణయాలు గ్రామ సభల ద్వారానే ముందుకు వెళ్తాయని, ప్రజల సూచనలు అత్యంత విలువైనవని ఆయన పేర్కొన్నారు. మార్కాపురం జిల్లా చేసినందుకు సీఎం చంద్రబాబుకు గ్రామ సభ తరఫున ధన్యవాదాలు తెలిపారు.

**ఉపాధి హామీ కాదు వికాసిత్ జీ రామ్ జీ**

సభలో అధికారులు ఉపాధి హామీ పథకాన్ని వికాసిత్ జీ రామ్ జీ పేరుతో నూతన దిశగా అమలు చేయనుండటం పై గ్రామస్థులకు వివరాలు తెలిపారు. ఈ పథకం ద్వారా శుభ్రత, పర్యావరణ సంరక్షణ,గ్రామాభివృద్ధి పనులకు మరింత ప్రాధాన్యం ఇస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు, మండల టీడీపీ అధ్యక్షులు చిట్యాల వెంగళ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ రామ సుబ్బయ్య, కార్యాలయ సిబ్బంది, టీడీపీ కూటమి నాయకులు, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొని గ్రామాభివృద్ధిపై అనేక అంశాలపై చర్చించారు.

## బాధితులకు న్యాయం అందించడమే మా లక్ష్యం




సూర్య ప్రతినిధి మార్కాపురం, మేజర్‌న్యూస్: నూతనంగా ఏర్పాటైన మార్కాపురం జిల్లాలో ప్రజలకు మరింత చేరువగా పోలీస్ సేవలు అందించాలనే ఉద్దేశంతో, జిల్లా పోలీస్ కార్యాలయం, మార్కాపురంలో సోమవారం జిల్లా ఇన్చార్జి ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ప్రజా సమస్యల ఫిర్యాదుల కార్యక్రమం నిర్వహించారు. కొత్త జిల్లా ఏర్పాటు అనంతరం మొట్టమొదటిసారిగా ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన ఫిర్యాదిదారుల వ్రాతపూర్వక వినతులను ఎస్పీ స్వీకరించి వారితో ముఖాముఖిగా మాట్లాడి వారి ఫిర్యాదుల సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని చట్టపరిధిలో పరిష్కరిస్తామని వారికి భరోసా కల్పించారు. భూ వివా దాలు, కుటుంబ కలహాలు, మోసాలకు సంబంధించిన ఫిర్యాదులు, మహిళల సమస్యలు, ఆర్థిక,భూ వివాదలకు సంబంధించిన పిర్యాదులు, గ్రామస్థాయిలో నెలకొన్న వివిధ సమస్యలను ప్రజలు ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. ఫిర్యాదులకు న్యాయం జరిగే విధంగా, పోలీస్ శాఖ ఎల్లప్పు డూ అందుబాటులో ఉంటుందని జిల్లా ఎస్పీ అన్నారు. అందిన ప్రతి ఒక్క ఫిర్యాదుపై సంబంధిత అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్య తీవ్రతను బట్టి వెంటనే చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం డిఎస్పీ యు.నాగరాజు, మార్కాపురం సీఐ సుబ్బారావు, త్రిపురా ంతకం సీఐ అసం, గిద్దలూరు రూరల్ సీఐ రామకోటయ్య, పొదిలి సీఐ రాజేష్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్ పురం పట్టణంలోని అతిపురాతన చారిత్రాత్మక శివాలయం శ్రీకామాక్ష సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానం నందు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భ ంగా ఉదయం దేవస్థానం అర్చకులు శ్రీకృష్ణశర్మ అధ్వర్యం లో స్వామివారికి అమ్మవా రికి పం చామృత అభిషేకం పూజలు నిర్వహి ంచి అనంతరం పట్టువస్త్రాలు పూల మా టలలతో అలంకరణ చేసి కుం కుమా ర్చన పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. సోమవారం పౌర్ణమి సందర్భంగా భక్తులు పాల్గొన్నారు.

## పెద్దదోర్నాల పేరును పెద్ద తోరణాలగా మార్చాలని వినతి



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మార్కాపురం జిల్లా. నూతనంగా ఏర్పాటైన మార్కాపురం జిల్లా కేంద్రంలో ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన లిప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ పి.రాజబాబు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి కలెక్టర్‌కు తొలి అర్జీని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శివపార్వతుల నిలయమైన పవిత్ర మహాక్షేత్రం శ్రీశైలం దర్శనానికి దేశనలుమూలల నుంచి వచ్చే భక్తులు పెద్దదోర్నాల మార్గం గుండా ప్రయాణిస్తూ దోర్నాల వద్ద తోరణాలు కట్టి శ్రీశైలం చేరుకుంటారని పేర్కొన్నారు.. ఈ నేపథ్యంలో “పెద్దదోర్నాల” అనే పేరును భక్తుల కోరికమేరకు “పెద్దతోరణాల”గా మార్పు చేయాలని వినతిపత్రంలో కోరినట్టు వెల్లడించారు. గతంలోనే ఈ పేరు ఉందన్న ఏలూరి.. కాలక్రమేణా అది ధోర్నాలగా మారిపోయిందని తెలిపారు.. భక్తి పరంపర, సాంస్కృతిక సంప్రదాయాలకు విలువనిచ్చి దోర్నాల పేరును మార్చవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నట్టు తెలిపారు. కాగా వినతిని స్వీకరించిన కలెక్టర్ పి. రాజబాబు స్పందిస్తూ, ఈ అంశంపై త్వరలోనే ప్రభుత్వంతో చర్చించి తగిన నిర్ణయం తీసుకునేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ సత్వర పరిష్కారాలు అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తంగిరాల అశోక్ రెడ్డి, బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి సతీష్, బత్తుల పాలంకయ్య, డాక్టర్ కిరణ్ కుమార్, ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వ్యవసాయరంగంపై బ్యాంకర్లు రుణాలు పెంచండి : కలెక్టర్

**సూర్యప్రతినిధి, బాపట్ల**



వ్యవసాయ, వ్యవసాయేతర పంటలకు బ్యాంకుల నుంచి మంజూరు చేసే రుణాలు పెంచాలని జిల్లాస్థాయి కమిటీ నిర్ణయం తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. వ్యవసాయ, వ్యవసాయేతర పంటల ఖర్చులపై అంచ నాల కమిటీ జిల్లాస్థాయి సమావేశం సోమవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. రానున్న ఖరీఫ్, రబీ సీజన్లలో పంటలకు అయ్యే ఖర్చు, వాటి అంచనాల ఆధారంగా రుణాలు పెంచాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం పంట సాగు చేసే రైతులకు గతేడాదిలో ఒక ఎకరాకు రూ.46 వేల నుంచి రూ.52 వేల వరకు రుణాలు ఇస్తున్నామన్నారు. పంటల సాగుకు ఖర్చులు పెరిగినందున బ్యాంకుల నుంచి ఇస్తున్న రుణాలు చాలడం లేదని రైతులు తమ అభిప్రాయాలను వెల్లడించారన్నారు. వారి అభ్యర్థనల మేరకు జిల్లాస్థాయి కమిటీ పరిశీలించిన తదుపరి వ్యవసాయ, ఉద్యానవన, మత్స్యకారులు, పశు పోషకులు, మేకలు, గొర్రెల పోషకులు తమ ఉపాధిని మెరుగుపరచుకోవడానికి ప్రస్తుతం ఇస్తున్న రుణాలకు 10 శాతం పెంచాలని చర్చించారు. 198 రకాలలో పంటల పెట్టుబడి రుణాలు పది శాతం పెంచాలని కమిటీ ఆమోదించిందన్నారు. బ్యాంకులు, సహకార సంఘాల సంస్థల నుంచి రుణం మంజూరు చేయడానికి పెంచాలని సూచించారు. సమావేశంలో కమిటీ కన్వీనర్ పిడిసిసి బ్యాంకు సీఈవో ఫణి కుమార్, నాబార్డు డీడీఎం రవికుమార్, ఎల్డిఎం శివ కృష్ణ, వ్యవసాయ శాఖ ఇన్చార్జి జెడి అన్నపూర్ణ, పశుసంవర్ధక శాఖ జెడి వేణుగోపాల్, మత్స్యశాఖ డిడి గాలి దేముడు, కమిటీలోని బ్యాంకు అధికారులు, అనుబంధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## మండల పాస్టర్స్ సంఘం నూతన కమిటీ ప్రెసిడెంట్ డిపి యేసయ్య



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పాస్టర్స్ అసోసియేషన్ మండల నూతన ప్రెసిడెంట్‌గా డిపి యేసయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు సోమవారం రామచంద్ర కోట క్రీస్తు సంఘం చర్చిలో జరిగిన మండల క్రిస్టియన్ పాస్టర్స్ అండ్ ఇవాంజెలిస్ట్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నిక సమావేశంలో డిపి యేసయ్యను నూతన ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా డి.యోహాను, మండల ప్రెసిడెంట్ డిపి యేసయ్య, వైస్ ప్రెసిడెంట్ యోబు, కార్యదర్శి అబ్రహం నాయక్, జాయింట్ సెక్రటరీ ఆశీర్వాదం, కోశాధికారి చాట్ల శ్యామ్, ఎగ్జిక్యూటివ్ నెంబర్స్‌గా సింగా ఆవులయ్య, ఎం.ఆనంద్, వై.ప్రకాశం, అడ్వైజర్లుగా ఎస్.దానియేలు, టి.సురేష్, పి.జాషువా లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# గ్రామాల అభివృద్ధికి పెద్దపీట

స్వచ్ఛ సంక్రాంతితో ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుదాం

ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: చెత్తరహిత గ్రామాలే లక్ష్యంగా, పరిశుభ్రమైన వాతావరణంలో ప్రజలు జీవించాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమని గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. సోమవారం రాచర్ల మండలం జే.పి.చెరువు గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛ సంక్రాంతి - స్వచ్ఛ గ్రామ పంచాయతీ ప్రత్యేక గ్రామసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, రైతులు, అధికారులను ఉద్దేశించి ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ప్రసంగించారు. స్వచ్ఛతే లక్ష్యం - సంక్రాంతి సంకల్పమని గ్రామీణ ప్రాంతాల్లో ఘన వ్యర్థాల నిర్వహణను పకడ్బందీగా అమలు చేసి, రోగాల బారి నుండి ప్రజలను రక్షించేందుకు ప్రభుత్వం ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ఉపాధి హామీతో వికసిత్ గ్రామ పంచాయతీలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు (చీణూ) గ్రామీణ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాయని, అందులో భాగంగా ఉపాధి హామీ పథకాన్ని మరింత బలోపేతం చేసినట్లు ఎమ్మెల్యే వివరించారు. గతంలో 100 రోజులుగా ఉన్న వేతన ఉపాధిని ఇప్పుడు 125 రోజులకు పెంచడం జరిగింది. ప్రతి ఇంటి నుండి వచ్చే చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, పంచాయతీ సిబ్బందికి సహకరించి మీ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు సమన్వయంతో పనిచేసినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమని అశోక్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాచర్ల మండల పార్టీ అధ్యక్షులు కటికే యోగానంద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, సొసైటీ బ్యాంకు చైర్మన్ గోపిరెడ్డి జీవన్ రెడ్డి, పార్లమెంట్ నాయకులు అంబవరం శ్రీనివాసరెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు కుప్పా రంగసాయి, మండల నాయకులు, మాజీ సర్పంచ్ దప్పిలి భాస్కర్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీ ప్రముఖులు, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నాటకోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా రంగభూమి కళాకారుల సంఘం ఒంగోలు వారి ఆధ్వర్యంలో ఈనెల జనవరి 10, 11, 12 తేదీల్లో ఎన్టీఆర్ కళాక్షేత్రంలో ప్రతిరోజు సాయంత్రం 5 గంటల నుండి జరగబోతున్న నాటకోత్సవాలకు సంబంధించిన కరపత్రమును సోమవారం ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్‌రావు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ నగరంలో ఉన్న రంగస్థల కళాకారులందరూ ఈ నాటకాలను చూసి కళాకారులను ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు మార్కెట్ కమిటీ చైర్మన్ రాచగల్లు వెంకట్రావు, కళాకారుల సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శ, కోశాధికారులు బేతంశెట్టి హరిబాబు, అంగలకుర్తి ప్రసాద్, ధేనువకొండ సుబ్బయ్య, కళాకారులు తాళ్లూరి శ్రీదేవి, ఎస్కే బాబు, ఎస్కే నజీర్, వాసేపల్లిపాటి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.





# పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజలకు గౌరవం

వికసిత్ భారత్ జీ రామ్ జీ కార్యక్రమంలో గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజలకు గుర్తింపు గౌరవం వస్తుందని అందులో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులు దేనని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మండలంలోని పోతవరం గ్రామంలో స్వచ్ఛక్రాంతి వికసిత్ భారత్ జి రాంజీ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల భాగస్వామితోనే పరిసరాల స్వచ్ఛత గ్రామాల అభివృద్ధి సాధ్యపడుతుందని అందుకు గ్రామస్తులందరూ సహకరించాలని డాక్టర్ లక్ష్మి కోరారు. గ్రామీణ కూలీలందరికీ 125 రోజులు పని దినాలు కల్పిస్తున్నట్లు ఆమె తెలిపారు స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ పంచాయితీ కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్మికులతో కలిసి గొట్టిపాటి లక్ష్మి రోడ్లు ఉడిచారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు తహసిల్దార్ శ్రావణ్ కుమార్, ఎంపీడీవో బి.కల్పన, వ్యవసాయ అధికారిణి రాధ, ఏపీఓ బి.మురళి, మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, పట్టణ పార్టీ అధ్యక్షులు పుల్లలచెరువు చిన్న పార్లమెంటు టిడిపి ఉపాధ్యక్షులు నాగరాజు, టీడీపీ జిల్లా కార్యదర్శి పఠాన్ సుభాని, ప్రజలు పాల్గొన్నారు.

# రెవెన్యూ సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

'మీకోసం'లో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులకు ఆదేశం





సూర్య ప్రతినిధి, మార్కాపురం, మేజర్‌న్యూస్: రెవెన్యూ సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లాలో తొలి జిల్లాస్థాయి మీకోసం కార్యక్రమం సోమవారం కలెక్టరేట్లో జరిగింది. ఇందులో 350కి పైగా అర్జీలు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అర్జీలలో ఎక్కువగా రెవిన్యూకు సంబంధించినవే ఉన్నా యన్నారు. భూ ఆక్రమణలు, వేరే వారి పేరుతో ఆన్లైన్ చేయటం, అసైన్మెంట్ సమస్యలు, ఇంటి స్థలాలకు సంబంధించిన అర్జీలు ప్రధానంగా ఉన్నాయన్నారు. ఇప్పటివరకు ఉన్న రెవెన్యూ అధికారాలను కిందిస్థాయికి ప్రభుత్వం బదలాయించినందున, అంటే జాయింట్ కలెక్టర్ స్థాయిలోని అధికారాలను ఆర్డీవోలకు, డివిజన్ స్థాయి అధికారాలను తహసీల్దారులకు ప్రభుత్వం కేటాయించిందన్నారు. మీకోసం కార్యక్రమంలో అర్జీ ఇస్తే సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకం ప్రజల్లో ఉన్నందున రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఆయన దిశా నిర్దేశం చేశారు. వచ్చే వారం నుంచి మీకోసం కార్యక్రమంతో పాటు రెవెన్యూ క్లినిక్ కూడా కలెక్టరేట్లో ఉంటుందని చెప్పారు ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో చిరంజీవి, డిపిఓ వెంకటేశ్వరరావు, ఇంచార్జ్ సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శ్రీధర్ రెడ్డి, జాన్సన్ కూడా కలెక్టర్‌తో పాటు అర్జీలు స్వీకరించారు. మార్కాపురం జిల్లా ఏర్పడిన తర్వాత కలెక్టరేట్లో మొదటిసారి మీకోసం కార్యక్రమం నిర్వహిస్తున్నందున అధికార యంత్రాంగం విస్తృతస్థాయిలో ఏర్పాట్లు చేసింది. అనంతరం సంబంధిత శాఖ ఉన్నతాధికారుల వద్దకు వెళ్లేలా అర్జీదారులకు సహాయం చేయటానికి ప్రత్యేక వాలంటీర్లను కూడా అధికారులు ఏర్పాటు చేశారు. తనిఖీలు చేసి అర్జీదారులను సంబంధిత అధికారుల వద్దకు పంపేలా భద్రతాపరంగా పోలీసులు పర్యవేక్షించారు.



## సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్‌ను తనిఖీ చేసిన జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి



పెద్దారవీడు, మేజర్‌న్యూస్: జిల్లా సాంఘిక సంక్షేమఅధికారి ఎన్.లక్ష్మ నాయక్ సోమవారం రాత్రి పెద్దారవీడు మండలం వైడీపాడులోని ప్రభుత్వ సాంఘిక సంక్షమ బాలుర హాస్టల్‌ను తనిఖీ చేశారు. జిల్లాకలెక్టర్ పి.రాజాబాబు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన్ ఆఫీసర్ - వన్ఇన్స్టిట్యూట్ కార్యక్రమంలో భాగంగా ఈహాస్టల్‌ను సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి హాస్టల్లోని సౌకర్యాలపై ఆరా తీశారు. హాస్టల్లో మొత్తం 120/120 విద్యార్థులు ఉన్నట్లు ఆయన తెలిపారు. హాస్టల్లోని సౌకర్యాలను పరిశీలించి విద్యార్థులతో కలసి భోజనం చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాలు అందుతుండటంపై లక్ష్మనాయక్ సంతృప్తి వ్యక్తం చేశారు. పదో తరగతి విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకొని మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రణాళికాబద్ధంగా పరీక్షలకు సన్నద్ధం కావాలని ఆయన సూచించారు.

## టిడిపి కూటమి ప్రభుత్వంలో రైతు సంక్షేమం

పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీలో నాయకులు

ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతుసంక్షమం లక్ష్యంగా పనిచేస్తున్నట్లు మండల టిడిపి నాయకులు అన్నారు. సోమవారం మండలం లోని ఉప్పలపాడు రెవెన్యూ పరిధిలో ఇటీవల రాష్ట్రప్రభుత్వం రాజముద్రతో ముద్రించిన పట్టాదారు పాసుపుస్తకాలను తహశీల్దార్ వి.ప్రసాద్,టిడిపి నాయకులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ వి.ప్రసాద్, మండల పరిషత్ టిడిపి ఫ్లోర్ లీడర్ డాక్టర్ బొమ్మన బోయిన వెంగయ్య, సర్పంచ్ వై.ప్రవీణ్ కుమార్,సొసైటీచైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి, నాయకులు యన్.సి.మాలకొండయ్య ,మన్నేపల్లి శ్రీనివాసులు, ఏ.రామకృష్ణంరాజు, ఇసుకపల్లి తిరపతయ్య, చావా సుబ్బయ్య,షేక్ ఖాజావలి, రాజశేఖర్, ప్రసాద్, భూషణం, రెవెన్యూ సిబ్బంది, పలువురు నాయకులు, రైతులు పాల్గొన్నారు.





## రాజముద్రతో రైతులకు భరోసా

పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన గొట్టిపాటి లక్ష్మి

దరిశి, మేజర్‌న్యూస్: రాజముద్రగలిగిన పట్టా పాసుపుస్తకాలు రైతులకు భరోసానిస్తుందని వైసీపీ ప్రభుత్వంలో పాస్‌పుస్తకాలపై జగన్ బొమ్మ ముద్రించుకొని వేల కోట్లు ప్రజాధనాన్ని దోచుకున్నాడని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మండలంలోని పోతవరం గ్రామంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రాజముద్రతో ముద్రించబడ్డ పట్టాదార్ పాస్ పుస్తకాలను దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం రాజముద్రతో భూమి యాజమాన్య పాస్ పుస్తకం అక్కుపత్రం హక్కు పత్రం పట్టాదార్ పాస్ పుస్తకలు ముద్రించలపై రైతుల హర్షం వ్యక్తం చేస్తున్నారు.తాసిల్దార్ తహసిల్దార్ శ్రావణ్‌కుమార్ ఎండిఓపి కల్పన ఏవో అనురాధ ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు మండల టిడిపి అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు పట్టణ పార్టీ అధ్యక్షులు పుల్లలచెరువు చిన్నఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు కాట్రాజు నాగరాజు నాగరాజు, రైతులు పాల్గొన్నారు.

## పాఠశాల సందర్శించిన డిఎల్ డిఓ శ్రీనివాసరెడ్డి



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని అంబవరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను సోమవారం డివిజనల్ అభివృద్ధి అధికారి, మండల స్పెషలాఫీసర్ శ్రీనివాసరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పదవతరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేకశిక్షణ తరగతులను స్పెషలాఫీసర్ పరిశీలించి పదవతరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు మంచిఫలితాలు సాధించేలా విద్యార్థులను ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని సూచించారు. అదేవిధంగా విద్యాపరంగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేకశ్రద్ధ కనబరచాలని ప్రభుత్వం విద్యాభివృద్ధికి అందిస్తున్న పథకాలు చేస్తున్న కార్యక్రమాలు ఖచ్చితంగా అమలు చేయాలని పాఠశాల అభివృద్ధి,విద్యార్థుల విద్యాభివృద్ధికి పాటుపడాలని సిబ్బందికి సూచించారు. అనంతరం మధ్యాహ్నభోజనం నాణ్యతను పరిశీలించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డిఎల్ డిఓ శ్రీనివాసరెడ్డి, ఎంఇఓ కొండారెడ్డి, హెచ్.యం.షరీఫ్, ఉపాధ్యాయులు ఉన్నారు.

## స్వచ్ఛసంక్రాంతి వికసిత్ భారత్ జీ రామ్ జీ గ్రామసభలు

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలో సోమవారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో స్వచ్ఛ సంక్రాంతి వికసిత్ భారత్ జీ రామ్ రామ్ జీ గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజలకు గౌరవం గుర్తింపు లభిస్తుందన్నారు. వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ మండల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. పరిశుభ్రతపై ప్రజలకు మరింత అవగాహన కల్పించేలా వికసిత్ భారత్ జీ రామ్ జి చట్టం గ్రామస్థాయిలో చేపట్టి అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేసేలా గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పరిసరాల శుభ్రతపై ప్రతి నెల ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు ఈ నెలలో స్వచ్ఛ సంక్రాంతి పేరుతో విశిష్టత స్థాయిలో కార్యక్రమాలను చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు ప్రజల భాగస్వామ్యంతోనే పరిసరాల స్వచ్ఛత ప్రాంతాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఆ దిశగా ప్రజలందరూ సహకరించాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశాలలో ఎంపీడీవో ఏవి రంగనాయకులు ఈఓఆర్డి జిల్లాని భాష ఏపీవో గురువర కుమార్ ఏపీఎం రఘునాధ బాబు, అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు ఎంపీటీసీలు, కార్యదర్శులు సచివాలయ సిబ్బంది ఉపాధి హామీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సర్కిల్ డవలప్‌మెంట్ పనులు పరిశీలన



ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: కార్పొరేటర్ సోషల్ రెస్పాన్స్ బులిటి విధానంలో నగరపాలక సంస్థ, కిమ్స్ వైద్యశాల యాజమాన్యం కలిసి స్థానిక కిమ్స్ వైద్యశాల ఫ్లైఓవర్ జంక్షన్ వద్ద చేపట్టిన కూడలి సుందరీకరణ, అభివృద్ధి పనులను నగరపాలక సంస్థ కమిషనర్ కె వెంకటేశ్వరరావు సోమవారం పరిశీలించారు. అక్కడ జరుగుతున్న పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట కార్పొరేషన్ ఇంజినీర్ ఏసయ్య, అసిస్టెంట్ ఇంజినీర్ అంజిరెడ్డి, తదితరులు ఉన్నారు.

## రిమ్స్‌ను అభివృద్ధి చేస్తాం

**మొదటి పేజీ తరువాయి** చేయడానికి నిధులు మంజూ రుచేస్తామని కలెక్టర్ చెప్పారు. ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు మాట్లాడుతూ ఒంగోలు రిమ్స్ హాస్పిటల్‌ను అభివృద్ధి చేయడానికి అన్ని రకాలచర్యలు తీసుకుంటా మని ఆయన చెప్పారు. రిమ్స్ హాస్పిటల్‌లో పారిశుద్ధ కార్యక్రమాల పైదృష్టి పెట్టాలని ఆయనఅధికారులకు సూచించారు. రిమ్స్ హాస్పిటల్‌లో



నిర్మించిన క్రిటికల్ బ్లాక్‌ను త్వరలో ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. ఈ సమావేశంలోరిమ్స్ ఆసుపత్రి సూపరిండెంట్ మాణిక్యరావు, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ యేసు పాదం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖఅధికారి వెంకటే శ్వర్లు, ఒంగోలునగర పాలక సంస్థ కమిషనర్ వెంకటేశ్వరరావు, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ కళ్యాణి, డాక్టర్ కేశవ, డాక్టర్ శ్యామల, డాక్టర్ రాజ్ విమల్, తదితరులు పాల్గొన్నారు.







# పేలప్రోలు బ్రహ్మానందంకి పలువురు ప్రముఖులు నివాళులు

గుంటూరు, మేజర్‌న్యూస్:బ్రహ్మంగారి మఠం ధర్మకర్త తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ పేలప్రోలు బ్రహ్మానందం పెద్దకర్మ ఒంగోలు గుంటూరురోడ్‌లోని పద్మావతి ఫంక్షన్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు మాజీ పార్లమెంటుసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి శాసన సభ్యులు బిఎన్.విజయ్‌కుమార్ మాజీ శాసన సభ్యులు చెంచు గరటయ్య, పిడిసి పిడిసిసి బ్యాంక్ జిల్లా చైర్మన్ కామేపల్లి సీతారామయ్య. ఓడా చైర్మన్ షేక్ రియాజ్ దామచర్ల పూర్ణచంద్రరావు మార్కెట్ కమిటీ చైర్మన్ రాచగర్ల వెంకట్రావు మాజీ మున్సిపల్ చైర్మన్లు మంత్రి శ్రీనివాసరావు యక్కల తులసిరావు సిపిఎం జిల్లా కార్యదర్శి షేక్ మాబు. టిడిపి పార్టీ జిల్లా కార్యదర్శి కొఠారి నాగేశ్వరరావు తదితరులు పాల్గొని ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు మా సానుభూతిని తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పేలప్రోలు రామకృష్ణ పరమ హంస (బిర్లా) మారెళ్ళ వివేకానంద, కాశయ్యస్వామి. కొమ్మి కృష్ణయ్య పోలినేని వెంకటసుబ్బయ్య మారెళ్ళ సుబ్బారావు జర్నలిస్టు యూనియన్ నాయకులు నాగేశ్వరరావు ఎస్.వి బ్రహ్మం ఎం ఎల్ వి ప్రసాద్ పోలినేని కిరణ్‌తో పాటు బ్రహ్మానందం కుమార్తెలు పోలినేని కవిత, నీరు కొండి ఉమ తదితర కుటుంబ సభ్యులు పాల్గొని బ్రహ్మానందంకి నివాళులర్పించారు.

## జగనన్న లేఅవుట్‌లో పొగాకు సాగు



**మొదటి పేజీ తరువాయి** వ్యక్తులు ఆక్రమించిన వ్యవహారం పెద్ద ఎత్తున చర్చనీయాంశంగా మారింది. సుమారు రూ.10 కోట్లకు పైగా విలువైన ప్రభుత్వ లే అవుట్ స్థలం కబ్జాకు గురైతే అందుకు కారకులైన వారి మీద చర్యలు తీసుకునే విషయంలో అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. వివరాలలోకి వెళితే... ఒంగోలునగరంలో ఇళ్ల స్థలాలు లేని పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చేందుకు గత ప్రభుత్వం అగ్రహారం సమీపంలో, వెంగముక్కపాలెం సమీపాన దాదాపు 300 ఎకరాలకు పైగా రైతుల నుంచి భూ సేకరణ పద్దతిలో భూమలు సేకరించింది. రెండు ప్రాంతాలలో కలిపి భూ సేకరణ కోసం దాదాపు రూ.200 కోట్లకు పైగా ప్రభుత్వం డబ్బులు చెల్లించింది. వెంగముక్కపాలెం సమీపంలో సుమారు 74 ఎకరాలలో లే అవుట్ వేసి పేదలకు పట్టాలు ఇచ్చారు. పట్టాలు పొందిన వారిలో అనర్హులు ఉన్నారని ఫిర్యాదులు రావడంతో ప్రస్తుత ప్రభుత్వం దాని మీద విచారణ జరుపుతోంది. వాస్తవమైన అర్హుల జాబితాను తయారు చేస్తుంది. ఈక్రమంలో వెంగముక్కపాలెం లే అవుట్ మీద కొంతమంది ప్రయివేటు వ్యక్తుల కన్ను పడింది. అనుకున్నదే తడువుగా సుమారు 14 ఎకరాలను దర్జాగా కబ్జా చేశారు. ఆక్రమించిన స్థలంలో ఇళ్ల స్థలాల కోసం ఏర్పాటు చేసిన హద్దురాళ్లను తొలగించి పొగాకు పంటను సాగు చేస్తున్నారు.

**ఒంగోలుకు సమీపంలో ఉన్నా...**

ఆక్రమణకు గురైన లే అవుట్ స్థలం ఒంగోలుకు సమీపంలో ఉంది. నిత్యం అధికారులు, ప్రజా ప్రతిధులు అటుగా రాకపోకలు సాగిస్తుంటారు. అక్కడ చుట్టూతా ఎప్పుడు చూసినా జన సంచారం ఉంటుంది. ఇంత భారీగా ప్రభుత్వ భూమి కబ్జాకు గురైతే ఎవరూ నోరు మెదపని పరిస్థితి నెలకొని ఉంది. జిల్లా కేంద్రంలో ఒక పెద్ద ప్రభుత్వ లే అవుట్‌లో కొన్ని ఎకరాల స్థలం కబ్జాకు గురైందని ఇటీవల కొంత మంది వ్యక్తులు రెవిన్యూ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఒంగోలు తహసిల్దార్ సంబంధిత స్థలంలో విచారణ చేపట్టారు. ప్రభుత్వ లే అవుట్ కబ్జాకు గురైందని నిర్ధారణకు వచ్చారు. ఇది జరిగి కూడా సుమారు 10 రోజులు గడిచింది. ఇంత వరకు ఆక్రమించిన వారి మీద చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఇది ప్రభుత్వ స్థలం అని కూడా ఆప్రాంతంలో ఎలాంటి బోర్డులు ఏర్పాటు చేయలేదు. దీంతో ఈ కబ్జాకు పాల్పడిన వ్యక్తులకు, అధికారులకు ఉన్న సంబంధాలు ఏంటని పలువురు విమర్శిస్తున్నారు. నగరపాలక సంస్థకు సంబంధించిన ఓ కీలకమైన ప్రజా ప్రతినిధి అక్కడ స్థలం కబ్జాకు గురైందన్న విషయాన్ని రెవిన్యూ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లారని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. అయినా రెవిన్యూ అధికారులు ఈ విషయాన్ని 'లైట్ ' తీసుకున్నారని సమాచారం.

**కబ్జాకు గురైన మాట వాస్తవమే: పిన్నిక మధుసూదన్, తహసీల్దార్**

వెంగముక్కపాలెం సమీపంలోని జగనన్న కాలనీ లే అవుట్‌లో కొంత స్థలం కబ్జాకు గురైన మాట వాస్తవమే. విషయం తెలిసి సంబంధిత స్థలాన్ని పరిశీలించడం జరిగింది. లోతైన విచారణ చేయాలని విఆర్‌ఓను ఆదేశించాను. విఆర్‌ఓ విచారణ చేస్తున్నారు. ఆక్రమించిన వారి మీద త్వరలోనే చర్యలు తీసుకుంటాం.

## ప్రజల అర్జీలకు సత్వరమే పరిష్కారం చూపాలి

### డిఆర్వో ఓబులేసు అధికారులకు ఆదేశం

### 'మీకోసం'లో 329 అర్జీలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చిన అర్జీలను సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఇంచార్జి జాయింట్ కలెక్టర్ చిన ఓబులేసు, అన్ని శాఖల అధికారులను ఆదేశిం చారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్ లోని పిజిఆర్‌ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఇంచార్జి జాయింట్ కలెక్టర్ చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కుమార్, కళావతి, విజయజ్యోతి, మాధురిలతో కలసి పాల్గొని ప్రజల నుంచి



అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఇంచార్జి జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ఆర్జీలను సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వచ్చిన అర్జీలపై సంబంధిత శాఖల జిల్లా అధికారి కచ్చితంగా పరిశీలన చేయాల్సిన అవసరం వుందన్నారు. ఈరోజు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో 329 వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుదాం:ఎంపీడీవో

పంగులూరు, మేజర్ న్యూస్: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతూ, ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుదామని ఎంపీడీవో స్వరూపరాణి అన్నారు. మండలంలోని 21 గ్రామపంచాయతీలలో కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమమైన వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవికా మిషన్ మరియు స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమాల అమలుపై అవగాహన కల్పించుటకు ప్రత్యేక గ్రామ సభలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కే స్వరూపరాణి మాట్లాడుతూ గ్రామ ప్రజలకు, వికసిత్ భారత్ గ్యారంటీ కార్యక్రమం ద్వారా గ్రామీణులకు ఉపాధి అవకాశాలు, స్వయం ఉపాధి మార్గాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, మహిళా సంఘాలకు ఆర్థిక స్వావలంబన కల్పించే విధంగా ప్రభుత్వం చేపడుతున్న పథకాల గురించి వివరించారు. అర్హుడైన ప్రతి వ్యక్తి ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందేలా గ్రామస్థులు చొరవ చూపాలన్నారు. ఉపాధి, పారిశుధ్యం, గ్రామాభివృద్ధి అంశాలపై చర్చించారు. బూదవాడ, కల్లంవారి పాలెం, చిన్నమల్లవరం గ్రామ సభలలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి .స్వరూపరాణి, కొండమంజులూరు గ్రామ సభలో డిప్యూటీ ఎం.పి.డి.ఓ. . సుమంత్, వైస్ ఎంపీపీ యర్రం శ్రీనివాసరెడ్డి, గుడిపాటి సుబ్బారెడ్డి, చింతల సహదేవుడు, బత్తుల వెంకట్రావు, కొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి, కొమ్మారెడ్డి సుబ్బారెడ్డి, నాయకులు,గ్రామాల ప్రజలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయి కేసులో నిందితురాలి అరెస్టు

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా, వేదుల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైం నెంబర్ 127/2025 (సెక్షన్ 351(2) దీఫీూ, 20(ఏ)(ii)(A) r/w 8(c) NDPS యాక్ట్) కేసుకు సంబంధించి గంజాయి అక్రమ రవాణా మరియు విక్రయాల్లో పాల్పడిన ఏ-2 నిందితురాలు మెద్రగుర్తి మేరీనీ వేదుల్లపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ అరెస్ట్ చేసి, సోమవారం బాపట్ల న్యాయస్థానంలో హాజరుపర చగా, ఆమెకు రిమాండ్ విధించారు. పోలీస్ దర్యాప్తులో నిందితురాలు తన భర్తతో కలిసి గంజాయి అక్రమ వ్యాపారంలో నిమగ్నమై, గంజాయిని చిన్నచిన్న పొట్లాలుగా తయారు చేసి అమ్ముతున్నట్టు నిర్ధారణ అయింది. ఈ సందర్భంగా వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ తరపున ప్రజలకు స్పష్టమైన హెచ్చరిక తెలియజేశారు. చీఖూ చట్టం కింద గంజాయి, ఇతర మత్తుపదార్థాల అక్రమ రవాణా, నిల్వ, విక్రయాలలో ఎవరైనా పాల్గొంటే, చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తప్పవు. ఇటువంటి నేరాలకు పాల్పడేవారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని వెదుళ్ళపల్లి ఎస్ఐ స్పష్టం చేశారు. అలాగే, గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల అక్రమ కార్యకలాపాలపై ప్రజలకు ఏదైనా సమాచారం ఉంటే, వారు నిర్భయంగా పోలీసులకు తెలియజేయవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని పోలీసులు హామీ ఇచ్చారు. ప్రజల సహకారంతోనే



మత్తు పదార్థాల నిర్మూలన సాధ్యమవుతుందని పేర్కొన్నారు. యువత భవిష్యత్తును నాశనం చేసే ఇలాంటి అక్రమ కార్యకలాపాలను పూర్తిగా అరికట్టేందుకు పోలీసు శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని తెలియజేశారు.



## బెస్త సంక్షేమం అభివృద్ధి కార్పొరేషన్ ప్రమాణ స్వీకారానికి హాజరైన ఎమ్మెల్యే వేగేశన

బాపట్ల, మేజర్‌న్యూస్: విజయవాడ గొల్లపూడి బీసీ భవన్లో సోమవారం ఏర్పాటు చేసిన బెస్త సంక్షేమం అండ్ అభివృద్ధి కార్పొరేషన్ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ తో కలిసి బాపట్ల నియోజ కవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని బాపట్ల పట్టణానికి చెందిన బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ గా చాపా సోమయ్యతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.




## పాస్టర్స్ యూనియన్ ఎన్నిక ఏకగ్రీవం

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: దోర్నాల అడ్డరోడ్డులోని సెంట్రల్ చర్చ్ ఆఫ్ క్రైస్ట్ నందు దోర్నాల మండల పాస్టర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక జరిగింది. దోర్నాల మండల క్రిస్టియన్ ఇవాంజిలిస్ట్ పాస్టర్స్ వెల్ఫేర్ సొసైటీ నూతన అధ్యక్షుడిగా పాస్టర్ బుట్టి పాల్ స్పర్జన్ ను పాస్టర్స్ యూనియన్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులు – సింగా యేసుదానం ఉపాధ్యక్షుడు – చాట్ల ఇర్మియా, కార్యదర్శి – మేడిపల్లి అశోక్ కుమార్, ఉప కార్యదర్శి – బరిగల ప్రసాద్ రావ్, కోశాధికారి – యలక పాటి రంజిత్ రాజ్, రికార్డ్ రైటర్ – చాట్ల రాజు, సలహాదా రులుగా రూబెన్, బేతం యోహాను, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా దిండి డేవిడ్ రాజు, సింగా సురేష్ బాబు, పూర్ణకంటి యోహానును పాస్టర్స్ యూనియన్ లోని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. పాస్టర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నికలో పూర్ణకంటి జేమ్స్,చాట్ల గంగయ్య, సింగా రాజేష్, యలకపాటి ప్రేమన్న, సింగా ఏసన్న, బూదాల సుబ్బయ్య, కాకర్ల రాజయ్య సేవకులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీలో కీలక మార్పులు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక పంచాయతీ కార్యాలయంలోని ప్రాంగణంలో వికసిత్ భారత్ – జి రామ్ జి గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేజర్ పంచాయతీసర్పంచ్ చిత్తూరి హరిక అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో



ఏపీవో. వాణిక్య మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ఇకపై వికసిత్ భారత్– జి రామ్ జి. (వీబీజీ రామ్జీ)గా మారిందని,పని దినాలు 100 నుంచి 125కు పెరుగాయని, కేంద్ర–రాష్ట్రాల వాటా 60:40కి మారుతుంది. వేతనాల చెల్లింపులో ఆలస్యమైతే పరిహారం, ఖరీఫ్ సీజన్లో 2 నెలల విరామం వంటి కీలక మార్పులతో ఈపథకం ఏప్రిల్ నుంచి అమలులోకి రానుందని అన్నారు. ఈ మార్పుల గురించి ప్రజలకు అవగాహన కల్పిం చేం టదుకే ఈగ్రామ సభ నిర్వహించామ న్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో టి.ఎల్ ప్రసూన్న దేవి మాట్లాడుతూ గ్రామ సభ ద్వారావికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళిక ఏర్పాటు చేస్తామన్నారు. శక్తివంతమైన నిరుద్యోగ భృతి ఏర్పాటు, నిర్ణీత సమయంలో చెల్లింపులు, ఆలస్యానికి పరిహారం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సెక్రటరీ శివ కోటేశ్వరరావు, బిజెపి నాయకులు తంగిరాల శ్రీరామ్ రెడ్డి, దొడ్డ శేషాద్రి,చంటి, పొందుగుల రామిరెడ్డి, పప్పతి సుబ్బారావు, షేక్. మం జూరు, బోళ్ల బాలకృష్ణారెడ్డి, ఇ.దేవయ్యయా దవ్, దేసు నాగేంద్రబాబు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.



## ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు

బాపట్ల, మేజర్‌న్యూస్: గోదా అమ్మవారికి సారె సమర్పణకు తరలివస్తున్న భక్తులు.బాపట్ల పట్టణంలో ధనుర్మాసం ఉత్సవాల్లో భాగంగా సోమవారం గోదా అమ్మవారికి సారె సమర్పణ చేసేందుకు మహిళలు వందలాదిగా సారెతో పట్టణంలో ఊరేగింపు నిర్వహిస్తూ శ్రీ భవన్నారాయణ దేవస్థానంలో ధనుర్మాస ఉత్సవాలు ఏర్పాటుచేసిన అమ్మవారికి సారె సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ ఆవరణంలో మహిళా భక్తులు భక్తి గీతాలు కోలాటం నిర్వహించారు.

## టిడిపి బాపట్ల పార్లమెంట్ ప్రధాన కార్యదర్శికి అభినందనలు

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన నక్కల వీరరాఘవులు సోమవారం ఎమ్మెల్యే నక్క ఆనందబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే నక్క ఆనందబాబు నక్కల వీరరాఘవను శాలువాతో ఘనంగా సత్కరించి, నూతన బాధ్యతలు విజయవంతంగా నిర్వర్తించాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## జనసేన గ్రామ పార్టీ ఎన్నిక

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని జనసేన పార్టీ మార్కాపురం ఇంచార్జి ఇమ్మడికాశీనాథ్ ఆధ్వర్యంలో తర్లుపాడు మండలంలోనితాడివారిపల్లె గ్రామంలో జనసేన గ్రామ పార్టీకమిటీని ఎన్నుకున్నారు. జనసేన పార్టీ సిద్ధాంతాలని పవన్కళ్యాణ్ ఆశయాలని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని జనసేన మండల నాయకులు వెలుగుకాశీ రావు తెలియచేశారు. ఈ సందర్భంగా కూటమిలోని అన్ని పార్టీలని కలుపుకొని ప్రజలకు సేవచేయాలని అలాగే రాబోయే స్థానిక ఎన్నికలకి సిద్ధంగాఉండాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ నాయకులు రొద్ద శ్రీను, వెన్నా రాజారామిరెడ్డి, కొండెబోయిన సునీల్, గంజరపల్లి మహేష్, చీకటి శివకాశి, గద్దం బాలరాజు, పఠాన్ కరిముల్లా, వన్నెబోయిన వెంకటేష్, షేక్ రఫీ, సయ్యద్ రఫీ, షేక్ మస్తాన్, షేక్ నాగూర్ పాల్గొన్నారు.

# పార్టీ కోసం కష్టపడిన పందిటి హరీష్

పామూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడి సేవ చేసిన పందిటి హరీష్ ప్రత్యేక నాయకుడు అని టిడిపి నేతలు కొనియాడారు. టిడిపి కనిగిరి నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడు పందిటి హరీష్ జన్మదిన వేడుకలు సోమవారం సాయంత్రం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో నిర్వహించారు. పందిటి హరీష్ పార్టీ కోసం కష్టకాలంలో చేసిన అశ్రద్ధా రహిత సేవలను ప్రశంసిస్తూ పందిటి హరీష్ చేసిన కృషితోనే పార్టీ బలపడుతోంది అని టిడిపి నేతలు అన్నారు.జన్మదిన కేకును కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు అందించారు. టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి నొస్సం నాగేంద్ర చారి జన్మదినం



సందర్భంగా కేక్ కట్ చేసి తినిపించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, బొల్లా నరసింహారావు, కోటిరెడ్డి, కావేరి రసూల్, మోబినా మౌలాలి, డివి మనోహర్, పత్తు మస్తాన్, మద్దిశెట్టి రమాదేవి, నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకలో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: సోమవారం పామూరులోని అనిల్ గార్డెన్స్ నందు జరిగిన మండలంలోని కోవిలంపాడుకు చెందిన పంచాయతీ ప్రముఖులు, టిడిపి నాయకులు ఆర్.వలి సోదరుడు ఆర్.ఖాశింపీరా కుమార్తె వివాహ వేడుకల్లో ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పాల్గొని ఆర్.బ్రదర్స్‌కు వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఉగ్రనరసింహారెడ్డి వెంట ఏయంసి చైర్మన్ యారవ రమా,శ్రీనివాస్, బొల్లా నరసింహారావు, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి పంచాయితీలో స్వచ్ఛ సంక్రాంతి





రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి గ్రామంలో స్వచ్ఛ సంక్రాంతి ఘనంగా నిర్వహించి తద్వారా ప్రతి ఒక్కరికి పండగ వాతావరణాన్ని కల్పించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ రవిబాబు సూచించారు సోమవారం మండల పరిధిలోని పేటేరు పంచాయతీలో వికసిత్ భారత్ జి రామ్ జీ స్వచ్ఛ సంక్రాంతి గ్రామ సభను సర్పంచ్ కనపర్తి వసుమతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండిఓ మాట్లాడుతూ ప్రతి కుటుంబం సంక్రాంతికి సుఖశాంతులతో తులతూగాలని ముందుగా మండల ప్రజానీకానికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచి కనపర్తి వసుమతి మాట్లాడుతూ పంచాయతీలో ప్రతి కుటుంబం కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో ఆనందంగా గడుపుతున్నా రని రానున్న కాలంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సహకారంతో పంచాయితీని మరింత అభివృద్ధి పథంలో నడుపుతామని అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రేపల్లె మండల ప్రజా పరిషత్ వైస్ ఎంపీపీ రావు నెహ్రూ లక్ష్మ ప్రభాకర్, కనపర్తి రవి కరణ్,పంచాయతీ సెక్రటరీ బొర్రా ప్రసాద్,నాగరాజు, పంచాయతీ, సచివాలయ సిబ్బంది ఆశా వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు, గ్రామ ప్రజలు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిన్నగంజాంలో రెవెన్యూ క్లినిక్

చిన్నగంజాం మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని మండల రెవెన్యూ అధికారి కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార రెవెన్యూ క్లినిక్ నిర్వహించారు. మండల రెవెన్యూ అధికారి ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి రెవెన్యూ సంబంధిత వినతులను స్వీకరించారు.మొత్తం ఎనిమిది వినతులు అందినట్లు అధికారులు తెలిపారు. వాటిలో భూ వివరాల నమోదు, నిషేధిత జాబితాకు సంబంధించిన విన తు టలు ఆరు ఉండగా, భూమి కొలతకు సంబంధించి నది ఒకటి, ఇంటి స్థలం కోసం ఒక వినతి వచ్చినట్లు వెల్లడించా రు.

## నీటి కుళాయిలు ఏర్పాటు చేయాలి: ఎమ్మెల్యే ఉగ్ర

కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ పరిధిలోని దొరువును కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సోమవారం సందర్శించారు. దొరువు వద్ద గల నీటి కుళాయిలను పరిశీలించి మరమ్మతులు చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ కమీషనర్ పి.శ్రీధర్, పట్టణ టీడీపీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, నీలిశెట్టి అంజినాయుడు తదితరులు ఉన్నారు.



# పది ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

## ప్రతి విద్యార్థిపై ప్రత్యేక దృష్టి పెట్టండి

## హాస్టళ్ల వెల్ఫేర్ ఆఫీసర్లకు జిల్లా సాంఘిక సంక్షమ అధికారి సూచనలు

**సూర్యప్రతినిధి, మార్కాపురం**

మార్కాపురం జిల్లాలోని సాంఘిక సంక్షమ వసతి గృహాల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా సాంఘిక సంక్షమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎన్. లక్ష్మనాయక్ ఆదేశించారు. సోమవారం మార్కాపురం ఎంపీడీఓ కార్యాలయంలో మార్కాపురం, బెస్తవారిపేట, గిద్దలూరు, కనిగిరి డివిజన్ల పరిధిలోని 44 వసతి గృహాల సంక్షమ అధికారులతో ఏఎస్ డబ్ల్యూఓఎస్, హెచ్‌డబ్ల్యుఓఎస్ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. విద్యా ప్రగతి: పదవ తరగతి విద్యార్థులకు ఇప్పటికే స్టడీ మెటీరియల్ పంపిణీ చేశాం. ప్రతి విద్యార్థి ఉత్తమ శ్రేణిలో పాస్ కావాలి. ముఖ్యంగా ఏబీసీడీ గ్రేడింగ్‌లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి, వారిని ఉన్నత గ్రేడ్‌లకు తీసుకురావాలి. పదవ తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన ః100 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికఃను పక్కాగా అమలు చేయాలి. ఆరోగ్యం, పరిశుభ్రత విద్యార్థులకు తప్పనిసరిగా కాచి వడపోసిన మంచినీటినే అందించాలి. ప్రతి నెలా వైద్యులతో క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి. వసతి గృహాల్లో ప్రతిరోజూ ముస్తాబు (పరిశుభ్రత) కార్యక్రమం నిర్వహించాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి. ప్రభుత్వ భవనాల్లో పెండింగ్‌లో ఉన్న మరమ్మతు పనులను తక్షణమే పూర్తి చేయించాలి. విద్యార్థుల ఆరోగ్యం, మెనూ, సంక్షమం పట్ల హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు పూర్తి బాధ్యతతో, అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో ఏఎస్డబ్ల్యూఓ రామకృష్ణా రెడ్డి, జిల్లాలోని వసతి గృహ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.




## ప్రపంచ తెలుగు మహాసభల్లో నెక్స్‌జెన్ విద్యార్థుల ప్రదర్శనకు ప్రశంసలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : గుంటూరులోని గత మూడు రోజుల నుండి జరుగుతున్న 3వ ప్రపంచ తెలుగు మహాసభలు అందరిని అలరించాయి. చివరి రోజు సోమవారం ఒంగోలుకు చెందిన నెక్ట్స్ జెన్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబర్చారు. శ్రీకృష్ణ రాయబారం పౌరాణిక నాటకాన్ని ప్రదర్శించారు. పాత్రకు అనుగుణంగా విద్యార్థులు వేషదారణలతో అద్భుతంగా పాత్రల్లో వదిగిపోయారు. తెలుగు గొప్పతనాన్ని చాటిచెబుతూ మన తెలుగు సంస్కృతి, దేశ సంప్రదాయాలను మళ్లీ గుర్తుకు తెచ్చుకునేలా శ్రీకృష్ణ రాయబారం పౌరాణిక నాటకాన్ని విద్యార్థులు అద్భుతంగా ప్రదర్శించారు. నిర్వహకులు డా. గజల్ శ్రీనివాస్ నెక్ట్స్ జెన్ స్కూల్ డైరెక్టర్ డా. మురళీధర్‌రెడ్డి, అరవింద్, కె. శ్రీకాంత్ బాబు, శ్రీ విద్యలతో పాటు ప్రిన్సిపల్ డా. రమేష్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

# అభివృద్ధి, సంక్షేమం గడపగడపకు అందిస్తా

## ఆధునిక పద్ధతులతోనే అధిక ఆదాయం - సాంకేతికత వైపు యువత నడవాలి

## డ్రోన్ టెక్నాలజీపై అవగాహనలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: ఆధునిక సాంకేతిక రంగంలో యువతకు ఉపాధి ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మ అన్నారు.డ్రోన్ టెక్నాలజీ పై సోమవారం స్థానిక డిగ్రీ కాలేజీలో జరిగిన అవగాహన కార్యక్రమంలో దర్శి తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మ టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఐటీ విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్‌బాబు యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించాలన్న సంకల్పంతో సాంకేతికత వైపు యువతను నడిపించే దిశగా డ్రోన్‌ల అవసరాన్ని ప్రజల్లో అవగాహన కలిగించి రైతులకు డ్రోన్‌ల ద్వారా సేద్యం అందించే విధంగా అందుకు సంబంధించిన యువతను టెక్నీషియన్లుగా తయారు చేసే ఉపాధి పొందే దిశగా ఇలాంటి మంచి కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం రూపొంది స్తుందని వివరించారు. గత ఐదేళ్లు వైసీపీ ప్రభుత్వంలో అన్ని రంగాలు దివాలా తీసాయని రాష్ట్ర ఖజానాకు గండి పడిందని తిరిగి రాష్ట్రంలో పాలనను గాడిలో పెట్టేందుకు అభివృద్ధి సంక్షమమే ధ్యేయంగా మన ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఆమె వివరించారు. మన అధినేతల స్ఫూర్తిగా తీసుకొని దర్శి ప్రాంతంలో అభివృద్ధి సంక్షమాన్ని ప్రతి గడపకు చేర్చే దిశగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా నా ప్రయాణం సాగుతుందనిడాక్టర్ లక్ష్మ వివరించారు. ఈ కార్యక్రమంలో దర్శి ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ కవిత ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, కాలేజీ విద్యార్థిని, విద్యార్థులు, దర్శి ఏఎంసి చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, దర్శి మండల టిడిపి అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, దర్శి టౌన్ టిడిపి అధ్యక్షులు చిన్న, వివిధ హొదాల్లో ఉన్న నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీలో ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్: పేద ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తున్నట్లు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ పేర్కొన్నారు. ఒంగోలు నియోజకవర్గంలో 19 మందికి రూ 11 లక్షల 78 వేలు ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు అయ్యింది. సోమవారం దామచర్ల నివాసంలో లబ్ధిదారులకు నగదు చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ పేదల ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ ద్వారా ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులతో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



# గ్రామ సభలు విస్తృతంగా నిర్వహించాలి: కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**సూర్యప్రతినిధి, బాపట్ల**



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వికసిత్ భారత్-జిరామ్‌జిగా పేరును మార్పు చేసిన నేపథ్యంలో గ్రామ సభలు విస్తృతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. పిజిఆర్ఎస్ సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో కలెక్టర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులు వినతిపత్రాల ద్వారా తమ సమస్యలను విన్నవించారు. అక్కడికక్కడే కలెక్టర్ వారికి పరిష్కార మార్గం చెప్పారు. కొన్నిటిని పరిశీలన, మరికొన్నిటిని క్షత్రస్థాయిలో విచారించాలని సంబంధిత అధికారులకు పురమాయించారు. వికసిత్ భారత్-జిరామ్‌జి పథకంపై రూపొందించిన గోడ పత్రాలు, కరపత్రాలను కలెక్టర్ విడుదల చేశారు. ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం పేరు మార్చిన విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ చెప్పారు. 125 రోజులు ఉపాధి కల్పించడమే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. గ్రామసభ వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికతో పథకాన్ని సమర్థంగా అమలు చేయాల్సి ఉందన్నారు. రుపేదలకు మెరుగైన హామీ ఇవ్వడమే ముఖ్య ఉద్దేశం అన్నారు. పిజిఆర్ఎస్ లో నమోదైన అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. పిజిఆర్ఎస్ అర్జీలపై సక్రమంగా ఆడిట్ నిర్వహించాలన్నారు. ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పించుకోరాదని సూచించారు. గత నెలలో బాపట్ల జిల్లాలో 1,009 ఈ ఫైల్స్ నమోదయ్యాయన్నారు. మొత్తంగా ఇప్పటివరకు రెవిన్యూశాఖలోనే అత్యధికంగా ఈ ఫైల్స్ వచ్చాయన్నారు. ఏపీఎస్ ఆర్టీసీ, విద్యుత్ శాఖలో డిసెంబర్ నెల మొత్తం మీద ఒకటి కూడా నమోదు కాకపోవడం ఏమిటని అధికారులను నిలదీశారు. ప్రభుత్వ ఉద్యోగులంతా తప్పనిసరిగా ఐజిఓటీలో నైపుణ్య శిక్షణలు పొందాలని కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగుల నైపుణ్యాలను మెరుగు దిద్దడానికే రాష్ట్ర ప్రభుత్వం ఐజిఓటి ద్వారా ఆన్ లైన్ శిక్షణలు ఇస్తుందన్నారు. ప్రజలకు సుపరిపాలన అందించే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతను గుర్తించకపోతే ఎలా పనిచేస్తారని నిలదీశారు. ఎన్నికల ఓటర్ల జాబితా తయారీలో దరఖాస్తులు పెండింగ్ లో లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. పర్చూరు నియోజకవర్గంలో 350 దరఖాస్తులు పెండింగ్ ఉండడం ఏమిటని వివరాలు అడిగి తెలుసుకున్నారు. చీరాల నియోజకవర్గంలో నూతనంగా ఓటు హక్కు కొరకు దరఖాస్తులు చేసుకున్న వారి అర్జీలను పెండింగ్ లో ఉంచడం ఏమిటని ఆరా తీశారు. త్వరగా పరిష్కరించాలని సూచించారు. యద్దనపూడి మండలంలో ఫామ్-7 కింద 45 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని, కారంచేడు మండలంలో ఫామ్-8 కింద నమోదైన 248 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండడంపై ఆరా తీశారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరించి ఆర్వోలు పనిచేయాలని ఆదేశించారు. రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు జిల్లాలో పెంచాలన్నారు. ఆర్మీ ఫ్లాగ్ డే, అమరవీరుల కుటుంబాలను గుర్తించుకుని విరాళాలు సేకరణ పెరిగాలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఉప కలెక్టర్ లవన్న, ఆర్‌డిఓలు, తహసిల్దారులు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

## రైతుల సంక్షమమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

కనిగిరి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో రైతుల సంక్షమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. సోమవారం బల్లిపల్లి పంచాయితీ బాల వెంకటాపురంలో రైతులకు కొత్త పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో రీ సర్వే పూర్తి చేసిన గ్రామాల లో కొత్తగా రైతులకు రాజముద్ర కలిగిన పట్టాదార్ పాస్ పుస్తకాలనుపంపిణీ చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. భూమి హక్కులకు సంబంధించిన పట్టాదార్ పాస్ పుస్తకం రైతులకు హక్కుగా ప్రభుత్వం కల్పించిందన్నారు. గత ప్రభుత్వంలో పాలకులు పాసు పుస్తకాలపై వ్యక్తిగత ఫోటోలను ముద్రించి రైతులకు పంపిణీ చేయడంజరిగింది అన్నారు.పట్టాదార్ పాస్ పుస్తకాల్లో ఉన్న క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేసిన వెంటనే రైతులకు సంబంధించి న భూముల వివరాలు, హద్దులు వెంటనే తెలుసుకోవచ్చునని ఆయన చెప్పారు.

**పరిసరాలు పరిశుభ్రంతో మంచి ఆరోగ్యం**

పరిసరాలు పరిశుభ్రంతో మంచి ఆరోగ్యం లభిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు .మండలంలోని బల్లిపల్లి పంచాయితీలో స్వచ్ఛ సంక్రాతి, వికసిత్ భరత్ జీ రామ్ జీ గ్రామసభ నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ స్థాయిలో చేపట్టే అభివృద్ధి పనులను తెలియజేసేలా ఈ గ్రామసభను నిర్వహించడం జరిగిందన్నారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రతినెలా ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే పరిసరాల స్వచ్ఛత ,ప్రాంతాల అభివృద్ధి జరుగుతుందని ప్రజలు సహకరించాలని కోరారు .తహశీల్దార్ జయలక్ష్మ ,ఎంపిడిఓ అబ్దుల్ ఖాదర్ ,టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# రెవెన్యూ క్లినిక్‌లు సమర్ధంగా నిర్వహించాలి: కలెక్టర్ వినోద్‌కుమార్

సూర్యప్రతినిధి, బాపట్ల



రెవెన్యూ క్లినిక్ లు సమర్ధంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. (రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా ప్రారంభించామని ఈ సందర్భంగా ప్రకటించారు. కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్ శిబిరాలను సోమవారం పరిశీలించారు. రెవెన్యూ సమస్యలపై ప్రజల నుంచి వస్తున్న అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని కోరారు. రెవెన్యూ క్లినిక్‌లపై ఆర్డీఓలు ప్రతి సోమవారం ఒక్కొక్క గ్రామానికి వెళ్లాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. అనంతరం రెవెన్యూ క్లినిక్ లలో ఏర్పాటుచేసిన నాలుగు శిబిరాలను ఆయన పరిశీలించారు. ప్రజలకు అందుబాటులో ఉంచిన రెవెన్యూ దస్త్రాలు, వాటి పరిష్కారం ప్రక్రియపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ సమస్యలు పూర్తిగా పరిష్కరించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అన్నారు. జిల్లాలోని ప్రజలంతా ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కలెక్టర్ వెంట జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఆర్ ఆర్ సి ఉప కలెక్టర్ లవన్న, కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు, కలెక్టరేట్ సిబ్బంది ఉన్నారు.



## రామ్‌జితో 125 పనిదినాలకు పెంపు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబంకు 125 రోజులు పని కల్పించడంతో పాటు పని దినంకు 307 రూపాయిలు ఇవ్వడం జరుగుతుందని ఎంపీడీఓ అద్దూరి శ్రీనివాసరావు అన్నారు. కర్లపాలెం పంచాయతీ లో గ్రామ సర్పంచ్ నక్కా లలిత కుమారి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ వికసిత భారత్ జి రామ్ జి పథకం వల్ల ఉపాధి హామీ పథకం కార్డుదారులకు 25 శాతం ఆదాయం పెరుగుతుందన్నారు.పని చేసిన వెంటనే చెల్లింపులు జరుగుతాయని,ఆలస్యం అయితే పరిహారం ఇవ్వడం కూడా జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ,పంచాయతీ ఇంచార్జి పద్మావతి, జడ్పీటీసీ పిట్ల వేణుగోపాలరెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు అమీర్ బేగ్,వార్డు మెంబర్లు పయనం శ్రీనివాసరెడ్డి,పిట్టు సుబ్బారెడ్డి, ముదునూరి సావిత్రి,బుర్ల వీరయ్య తదితరులు పాల్గొన్నారు



## భద్రతా నియమాలను పాటించాలి

కర్లపాలెం, మేజర్ న్యూస్: వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ, హెల్మెట్లు ధరించండి క్షమంగా ప్రయాణం చేయాలని ఎస్ ఐ రవీంద్ర అన్నారు.కర్లపాలెం ఐలాండ్ సెంటర్ లో హమాలీల మెస్త్రి, వార్డు మెంబర్ ఎట్రా నాగిరెడ్డి సహకారంతో 21 మంది కూలీలకు ఎస్ ఐ రవీంద్ర చేతుల మీదగా అందించారు. రోడ్డు భద్రతా నియమాలు, హెల్మెట్ యొక్క రక్షణ మొదలగు అంశాల మీద మండల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ బాపట్ల పార్లమెంటు ఉపాధ్యక్షులు మద్దాల ముసలయ్య, గ్రామ సర్పంచ్ చీరాల వెంకటలక్ష్మ శ్రీనివాస్ రెడ్డి, నాగిరెడ్డి, పులుగు రాంబాబు, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## అఖండ-2 ఉచిత సినిమా ప్రదర్శన

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం మరియు పరిసర ప్రాంత ప్రజలకు విజ్ఞప్తి.భట్టిప్రోలు పార్వతీ టాకీస్ లోఅఖండ -2 తాండవం సినిమా నాలుగు ఆటలు ఉచితంగా ప్రదర్శింపబడును.(మంగళ,బుధవారం మాత్రమే) సినిమా ప్రదర్శన జరుగుతుందని కాలంగి పాండురంగారావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఉదయం11.30,మధ్యాహ్నం 2.30,రాత్రి 6.30, 9.30 ప్రదర్శనలు ఉంటాయన్నారు.సకుటుంబ సమేతంగా, బంధుమిత్రులతో కలసి చూడవలసిన చిత్రం మన్నారు.ఈ అవకాశం మనందరి కోసం, మనదిగా భావించి వీక్షించగలరని ఆయన కోరారు.

## చట్టపరిధిలో ఫిర్యాదిదారుల అర్జీలను పరిష్కరిస్తాం: ఎస్పీ

సూర్యప్రతినిధి, బాపట్ల



ఫిర్యాదిదారుల అర్జీలను చట్టపరిధిలో విచారించి, నిర్ణీత గడువులోగా పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ అర్జీదారులకు భరోసా కల్పించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదిదారుల అర్జీలను ఆయన స్వయంగా స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొని, అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, భర్త, అత్తారింటి వేధింపులు, భూ వివాదాలు, ప్రేమ పేరుతో మోసం, నగదు లావాదేవీలకు సంబంధించిన మోసాలు తదితర పలు సమస్యలను ఫిర్యాదిదారులు స్వేచ్ఛగా విన్నవించుకున్నారు. అర్జీలను చట్టపరిధిలో విచారించి, నిర్ణీత గడువులోగా పరిష్కరిస్తామని ఫిర్యాదీదారులకు భరోసా కల్పించారు. వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో ఎస్పీ ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదు అర్జీలను పరిశీలించి, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవాలైనట్లయితే చట్టపరిధిలో తక్షణ చర్యలు చేపట్టాలని, తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి పంపాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్య క్రమంలో మొత్తం 67 అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సిసిఎస్ డిఎస్పీ పి. జగదీష్ నాయక్, పీజీఆర్ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ పి. ప్రభాకర్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛతతోనే గ్రామ వికాసం సాధ్యం: నర్రా



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: స్వచ్ఛతతోనే గ్రామ వికాసం సాధ్యం అవుతుందని జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య అన్నారు.నిజాంపట్నం పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి మోడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన వికసిత్ – జి రామ్ జి, స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, తాగునీటి సరఫరా, రహదారులు, వీధి దీపాలు, పారిశుధ్య నిర్వహణ, పంచాయతీ సేవలపై సభలో చర్చించారు.నర్రా సుబ్బయ్య మాట్లాడుతూ గ్రామాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న పలు కార్యక్రమాలను వివరించారు.స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమాల్లో భాగంగా గ్రామ పరిశుభ్రతకు ప్రతి కుటుంబం బాధ్యత వహించాలని సూచించారు.తడిఉపొడి చెత్తను వేరు చేయడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, డ్రైనేజీలను శుభ్రంగా ఉంచడం, వీధుల్లో చెత్త వేయకుండా చూడాల్సిన అవసరాన్ని ప్రజలకు గుర్తుచేశారు.గ్రామాభివృద్ధి కేవలం ప్రభుత్వ బాధ్యత కాదని, ప్రజలు భాగస్వాములైతేనే గ్రామం నిజంగా వికసిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోలు కుమారస్వామి, శివ కుమార్, ఏపీఓ జయ చంద్ర, సర్పంచ్ కట్టా పోలేరమ్మ, టీడీపీ టౌన్ అధ్యక్షులు ఖాదర్ బాబు, డీసీ వైస్ చైర్మన్ నక్కల పోలిరాజు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## విబిజి రామ్‌జి పథకాన్ని సద్వినియోగపరుచుకోవాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం సెగ్మెంట్ లోని కొత్తనందాయపాలెం గ్రామంలో జరిగిన గ్రామ సభలో ఆ సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనికుల అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు పాల్గొన్నారు. గ్రామ సభలో ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగకరమైన సంచలన మార్పులతో వి బి జి రామ్ జి(వికసిత్ భారత్ రోజ్ గార్ ఆజి విక మిషన్ 2025) పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టడం సంతోష దాయకమని కొనియాడారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ యొక్క విబి జి రామ్ జి పథకాన్ని సద్వినియోగ పరుచుకోవాలన్నారు. సర్పంచ్ ఆట్ల వెంకటేశ్వరమ్మ అయ్యప్ప రెడ్డి తో కలిసి విబి జి రామ్ జి పథకానికి సంబంధించిన పాంప్లెట్ లను ప్రజలకు తెలిసే విదంగా ప్రచారం కోసం ప్రదర్శించారు. సెక్రటరీ ఆట్ల మురళి రెడ్డి గ్రామస్తులకు విబి జి రామ్ జి పథకం యొక్క విధివిధానాలను వివరించారు. ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు సర్పంచ్ ఆట్ల వెంకటేశ్వరమ్మ లు ప్రజలను నుండి సమస్యలు తెలు సుకొని పరిష్కార మార్గాలు సూచించారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మురళి రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామస్తులు , సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## పంటలు నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

### - వ్యవసాయ అధికారి నిర్మలాదేవి

చీరాల మేజర్‌న్యూస్: ఇటీవల తుఫాను కారణంగా చీరాల నియోజకవర్గంలో మాగాణి ప్రాంతంలో వరి పంట పూర్తిగా దెబ్బతింది. నష్టపరిహారం ఇప్పటివరకు ఇవ్వలేదు కనుక, గతంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ఆర్డిఓ చంద్రశేఖర్ నాయుడు కు అర్జీ ఇచ్చారు. దానిని అనుసరించి సోమవారం రైతులను వ్యవసాయ అధికారి నిర్మలాదేవి .పిలిపించి, నష్టపరిహారం ఎన్ని ఎకరాలకు సంబంధించినదో మేము ప్రభుత్వానికి పంపించడం జరిగిందని త్వరలోనే నష్టపరిహారం అందిస్తామని తెలిపారు. రైతులకు అండార్స్మెంట్ లెటర్ కూడా ఇవ్వడం జరిగింది. రైతులు ఇబ్బందిలో ఉన్నందున, ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బి. వినోద్ కుమార్ కు నివేదికలు పంపవలసిందిగా కోరడం జరిగిందని, నష్టపరిహారం చెల్లించని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆందోళన ఉధృతం చేస్తామని రైతులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చీరాల వైఎస్ఆర్ రైతు విభాగాధ్యక్షులు కావూరి రమణారెడ్డి, గండూరి వెంకట్రావు, దేవ సహాయం, రైతులు పాల్గొన్నారు.

## జబర్దస్త్ రోజా నీ కంపునోరు కట్టిపెట్టు: ఇక్కుర్తి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: జబర్దస్త్ రోజా, కంపునోరు వేసుకుని ఏమి మాట్లాడుతున్నావో కూడా తెలియని భాష నువ్వు మాట్లాడితే చెప్పు తీసుకుని కొట్టవలసి వస్తుందని బాపట్ల జిల్లా జనసేన సీనియర్ నాయకులు ఇక్కుర్తి శ్రీనివాసరావు హెచ్చరించారు.సోమవారం ఆయన భట్టిప్రోలు విలేకరులతో మాట్లాడుతూ జనసైనికులు అంటే నీతి నిజాయితీకి మారుపేరుగా ఉంటారు.కానీ వైయస్సార్ సిపి కార్యకర్తలు మాదిరిగా జేబుదొంగలు,చైన్ దొంగలు కాదని,గత వైసిపి గవర్నమెంట్ లో మంత్రిగా టిటిడి దేవస్థానాన్ని ఎంత దోచుకున్నావో అందరికి తెలుసు, త్వరలోనే సిట్ అధికారులు నిన్ను కటకటాల పాలు చేస్తారని తెలుసుకుని చెన్నై వెళ్లే ఆలోచనలో ఉన్నావు.అక్కడ సినీ నటుడు విజయ్ స్థాపించిన పార్టీలో చేరతానని నీవు అనుకుంటే అక్కడ చేర్చుకోరు,నీవు నీ పాదం ఐరన్ లెగ్ అని అందరికీ తెలుసు.మళ్ళీ ఎ గతి లేక వైసీపీకి వచ్చి నేను ఉన్నాను అని గుర్తు చేసుకోవడానికి నీది ఐరన్ లెగ్. జనసేన ని, జనసైనికులు జెండాలు మోసే వారని నీవు విమర్శిస్తే,జనసైనికులు చేతులు కట్టుకుని కూర్చోరని చెప్పులు తీసుకుని కొడతారని అది నీవు గుర్తుపెట్టుకోవాలని శ్రీనివాసరావు రోజాపై ఫైర్ అయ్యారు.త్వరలోనే సిఐడి ఎంక్వయిరీ చేస్తున్నారని రోజా అక్రమ సంపాదన కూడా కూటమి ప్రభుత్వం బట్టబయలు చేస్తుందన్నారు.పవన్ కళ్యాణ్ ను గానీ జనసైనికుల ను గాని విమర్శించే నైతిక విలువలు రోజాకి లేవని ఇక్కుర్తి మండిపడ్డారు.



## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నిజాంపట్నం గ్రామానికి చెందిన సున్నంపూడి గోవిందరాజుకు చెందిన బోటు శనివారం హార్బర్ నుంచి చేపల వేటకు బయలుదేరుతున్న సమయంలో ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది.ఈ ఘటనలో బోటు యజమానికి భారీ ఆర్థిక నష్టం వాటిల్లింది.అలాగే శుక్రవారం నిజాంపట్నం హార్బర్‌లో పీత పానకాలు అనే మత్స్యకారుడు సముద్రంలో వేటకు వెళ్లేందుకు సిద్ధమవుతున్న బోటులోని కింది భాగంలో ఉన్న ఫ్యానును పరిశీలించేందుకు కాలవలోకి దిగి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందాడు.ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని కలిగించింది.ఈ రెండు ఘటనల సమాచారం అందుకున్న రేపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త డాక్టర్ ఈవూరు గణేష్ సోమవారం బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు.పార్టీ అన్ని విధాలుగా బాధితులకు అండగా ఉంటుందని ఆయన భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో నిజాంపట్నం మండల కన్వీనర్ యార్లగడ్డ వెంకట రాంబాబు, స్థానిక వైసీపీ నాయకులు అజీమ్ బేగ్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామాలకు నిరంతర విద్యుత్తు: ఈఈ నల్లూరి మస్తాన్‌రావు



అద్దంకి, మేజర్‌న్యూస్: వినియోగదారుల సంతృప్తి ధ్యేయంగా ప్రజల చెంత సమస్యలను పరిష్కరించేందుకు గాను, విద్యుత్ శాఖ పై ప్రజలు సంతృప్తి స్థాయిని పెంచే విధంగా వినియోగదారుల విద్యుత్ అదాలత లను ప్రతి గ్రామంలో నిర్వహిస్తున్నారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాల మేరకు గోపాలపురం గ్రామంలో ప్రత్యేక విద్యుత్ అదాలత్ నిర్వహించడం జరిగింది. గతంలో యర్ర రాఘవయ్య మరియు మిగిలిన గ్రామస్తులు పలుమార్లు మంత్రిని కలిసి గ్రామంలో పూర్తిస్థాయిలో స్తంభాలను మార్చి కొత్త లైన్లతో ఆధునికరించాలని, సమీపంలో ఉన్న అద్దంకి మాదిరిగా త్రీ ఫేస్ పరివర్తకాలు ఏర్పాటు చేసి గ్రామమునకు త్రి ఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరిన మేరకు మంత్రి ఆదేశాలతో పాత లైన్ల స్థానంలో కొత్త లైన్లు వెయ్యడం మరియు పాత స్తంభాల స్థానంలో 380 కొత్త స్తంభాలు ఏర్పాటు చేయడం మరియు నిరంతర త్రీ ఫేస్ విద్యుత్ సరఫరా కోసం నాలుగు 63 వి పరివర్తకాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆ శాఖ ఈఈ నల్లూరి మస్తాన్ రావు తెలిపారు. గ్రామంలో పనులు పూర్తి అయిన సందర్భంగా విద్యుత్ అధికారులు గ్రామంలో పర్యటించి జరిగిన పనులను పరిశీలించి, నూతనంగా ఏర్పాటు చేసిన పరివర్తకములను విద్యుతీకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో జరిగిన విద్యుతీకరణ పనులకు గాను 1 కోటి 15 లక్షల రూపాయల వ్యయం అయినట్లుగా తెలిపారు. అలాగే గ్రామంలోని ఎస్సీ, ఎస్టీ కాలనీలో నెలకు 200 యూనిట్ల కంటే తక్కువ వినియోగం కలిగిన వినియోగదారుల ఇళ్లకు పీఎం సూర్యఘర్ పథకం కింద రెండు కిలోవాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ ప్లేట్లను అమర్చడం జరుగుతుందని అందుకుగాను అనువైన ఇళ్ళను గుర్తించి ఆయా వినియోగదారులకు నెలకు 200 రూపా యలు అద్దెగా చెల్లించడం జరుగుతుందని తెలిపారు. సమీక్షలో భాగంగా విద్యుత్ సిబ్బంది పనితీరు గురించి గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులందరికీ విద్యుత్ సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉంటారని మరియు విద్యుత్ సిబ్బందిని సంప్రదించుట కొరకు వారి యొక్క మొబైల్ నెంబర్లను పంచాయతీ ఆఫీసు నందు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ నిర్వాహక ఇంజనీర్ శివ ప్రసాద్ , గ్రామస్తులు ఎర్ర రాఘవయ్య, ఎర్ర శ్రీనివాసరావు, ఎర్ర శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## బాల్య వివాహాల నిర్మూలనలో భాగస్వాములు కావాలి

చుండూరు (భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: బాల్య వివాహాల నిర్మూలనలో ప్రజలు భాగస్వాములు కావాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్ శకుంతల అన్నారు. సోమవారం యడ్లపల్లి అంగన్వాడీ కేంద్రంలో బాల్య వివాహల నిర్మూలన పై తల్లులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సమావేశంలో శకుంతల మాట్లాడుతూ బాల్య వివాహ యుక్త భారత్ కార్యక్రమం పై వంద రోజుల పాటు అన్ని అంగన్వాడి కేంద్రాల్లో బాల్యవివాహాలపై తల్లులకు ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. బాల్యవివాహాల ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ఎక్కువగా అవగాహన సదస్సులు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. బాల్య వివాహాల రద్దు కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. చట్టప్రకారం ఆడపిల్లల వివా హ వయసు 18 మగ పిల్లల వయసు 21 సంవత్సరాలు నిర్ణయించడం జరిగిందన్నారు. చిన్న వయసులోనే వివాహాలు జరిపితే మానసిక ఎదుగుదల లోపించి అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు మహాలక్ష్మ,చెంచులక్ష్మ,పార్వతి,రత్న, భ్రమరాంబ,తల్లులు పాల్గొన్నారు.




## బాల్యవివాహాలపై తల్లులకు అవగాహన

కొల్లూరు, మేజర్‌న్యూస్:బాల్యవివాహాల వల్ల జరిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని దోనేపూడి సూపర్వైజర్ ఫజరున్నిసా సోమవారం ధోనిపూడి,ఆలపాటి నగర్ అంగన్వాడీ కేంద్రాల్లో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సమావేశంలో ఫజరున్నిసా మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరం అన్నారు. బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాల గురించి, బాలల హక్కులను గురించి తల్లులకు అవగాహన కల్పించారు. తల్లిదండ్రులకు బాలికలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి వివరించారు. బాల్యవివాహాల నిర్మూలనకు అధికారులు ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. బాల్య వివాహాలు లేని సమాజం పురోగతి సాధిస్తుందన్నారు. 100 రోజుల ప్రచారం ప్రభుత్వంలో భాగంగా ప్రతి అంగన్వాడీ కేంద్రంలో తల్లులతో బాల్యవివాహాల వల్ల జరిగే నష్టాలు పై సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. అంగన్వాడీ కార్యకర్త రాజ్యలక్ష్మ ,తల్లులు పాల్గొన్నారు.



## మృతిచెందిన దైవ సేవకుల కుటుంబానికి చేయూత

రేపల్లె, మేజర్‌న్యూస్: పాస్టర్స్ ఫెలోషిప్ ద్వారా మృతిచెందిన పాస్టర్ ఆదాము కుటుంబానికి చేయూత అందిస్తామని రేపల్లె పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు కట్టుపల్లి విజయరాజు అన్నారు సోమవారం ఇటీవల మరణించిన మోర్తోట గ్రామానికి చెందిన దైవజనులు ఆళ్లమూడి ఆదాము కుటుంబాని రేపల్లె పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు కట్టుపల్లి విజయరాజు కమిటీ సభ్యులు పాస్టర్ ఫ్రాన్సిస్ వరప్రసాద్ మోజెస్ ఇస్సాకు సభ్యులు కలిసి ఆ కుటుంబాన్ని పరామర్శించి పెలోషిప్ ద్వారా 19500 రూపాయలు అందచేశారు. రేపల్లె నియోజకవర్గం లొ ఏ పాస్టర్స్ అయినా ఇబ్బందుల్లో ఉన్న హాస్పిటల్లో ఉన్న మా వంతు సహాయం చేస్తామని రేపల్లె పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు కట్టుపల్లి విజయరాజు తెలియజేశారు.

## నేడే గుంటూరు ఛానల్ పర్చూరు వరకు పొడిగించాలి

పర్చూరు,మేజర్ న్యూస్: గుంటూరు ఛానల్ పర్చూరు వరకు పొడిగించి పర్చూరు. పరిసర గ్రామాల్లో సాగు త్రాగు నీటి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 6వ తేదీ మంగళవారం స్థానిక బొమ్మల సెంటర్లో. ఉదయం 10 గంటలకు నిర్వహించే ధర్నాలో రైతులు విరివిగా పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని నల్లమడ రైతు సంఘం అధ్యక్షుడు కొల్లా రామ్మోహన్ రావు కోరారు..

## జాలాది మోహన్‌కు ఆంధ్ర సారస్వత పరిషత్ సత్కారం



చీరాల, మేజర్‌న్యూస్: ఆంధ్ర సారస్వత పరిషత్, ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో 2026 జనవరి 3, 4, 5 తేదీల్లో గుంటూరులోని అమరావతి శ్రీ సత్యసాయి ఆధ్యాత్మిక సిటీ ప్రాంగణంలో కవి సమ్మేళనం జరిగింది. ఈ సమ్మేళనంలో అనేక దేశాలకు చెందిన కవులు, రచయితలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవి, రచయిత, వ్యక్తిత్వ వికాసకులు జాలాది మోహన్‌ను నిర్వాహకులు గజల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి ప్రశంసాపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కలిమిశ్రీ, కొల్లూరి రాజేష్ పాల్గొన్నారు. జాలాది మోహన్ వేలాది మంది విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంలో దిశానిర్దేశం చేస్తూ, మద్యపాన నిషేధ ఉద్యమాల్లో పాల్గొన్నారు. కరోనా కాలంలో అన్నదానం, వస్త్రదానం నిర్వహించారు. సూపర్ స్టార్ కృష్ణ కళాపరిషత్ స్థాపించి కవులు, కళాకారులను సత్కరిస్తూ తెలుగు భాష, సాహిత్యం, కళల పరిరక్షణకు కృషి చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం, తెలుగు అకాడమీ, నేషనల్ బుక్ ట్రస్ట్, సాహిత్య అకాడమీ (న్యూఢిల్లీ), ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక శాఖ, విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ, తానా, ఆంధ్ర సారస్వత పరిషత్ తదితర జాతీయ, అంతర్జాతీయ సంస్థలు జాలాది మోహన్‌ను పురస్కారాలతో ఘనంగా సత్కరించాయి. ఈ సందర్భంగా కవులు, కళాకారులు, ఉపాధ్యాయులు పాలేటి కోటేశ్వరరావు, గంటా కోటేశ్వరరావు, పిగిలి శ్రీనివాసరావు, వెంకట్ రావు తదితరులు జాలాది మోహన్‌ను అభినందించారు.

## 9 గ్రామపంచాయతీల్లో గ్రామసభలు విజయవంతం



వేటపాలెం మేజర్ న్యూస్: వేటపాలెం మండల పరిధిలోని 9 గ్రామపం చాయతీల్లో గ్రామసభలు సోమవారం విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ గ్రామసభలకు ఎంపీడీవో రాజేష్ బాబు ముఖ్య అతిథిగా హాజరై, గ్రామా భివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై గ్రామస్థులకు అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రతి పాదించిన "వికసిత్ భారత్ గ్రామ గ్యారంటీ" కార్యక్రమాన్ని గ్రామ స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచిం చారు. గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా స్వచ్ఛ సంక్రాంతి పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో శుభ్రత, పరిశుభ్రతపై ప్రత్యేకంగా చర్చించారు. ప్రతి ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం తో పాటు, ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలి అని సూచిం చారు. గ్రామాల అభివృద్ధి, ఉపాధి హామీ పథకం అమలు, త్రాగునీటి సదుపాయాలు, పారిశుద్ధ్య నిర్వహణ, పచ్చదనం పెంపు వంటి అంశాలపై గ్రామస్థులకు వివరించారు. ప్రభుత్వ పథకాలు పూర్తిస్థాయిలో అమలయ్యేలా ప్రజలు సహకరించాలని కోరారు. ఈ గ్రామసభల్లో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని నిర్ణయం తీసుకున్నారు.

## ప్రజా ఫిర్యాదుల దినానికి ఎనిమిది అర్జీలు




చిన్నగంజాం, మేజర్‌న్యూస్: ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల దినానికి, 8 అర్జీలు అందినట్లు తాసిల్దార్ జువ్విగుంట ప్రభాకర్ రావు తెలిపారు. రెవెన్యూ ఆన్లైన్ కొరకు ఒక అర్జీ ,22ఏ కొరకు 6 అర్జీలు, ఇంటి స్థలం కొరకు ఒక అర్జీ,అందాయని తాసిల్దార్ తెలిపారు. వచ్చిన అర్జీలను ప్రాధాన్యతాక్రమంలో పరిశీలించి పరిష్కరిస్తా మన్నారు. కార్యక్రమంలో తాసిల్దార్ ప్రభాకర్ తో పాటు వీఆర్వో దానియేలు, సిబ్బంది పాల్గొన్నారు.



## స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామ పంచాయతీ

పర్చూరు, మేజర్‌న్యూస్: పర్చూరు గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో సోమవారం పర్చూరు గ్రామ సర్పంచ్ శ్రీమతి మల్ల అంజమ్మ అధ్యక్షతన జరిగిన స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామ పంచాయతీ. కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు అంశాలను చర్చించారు. అనంతరం. కూరగాయలు మార్కెట్లో రైతు బజారు షెడ్ల నిర్మాణం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను. నిషేధిస్తూ. ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు ఆమె తెలిపారు. గ్రామ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన బాపట్ల డి ఎల్ డి ఒ విజయలక్ష్మ మాట్లాడుతూ చెత్త, ప్లాస్టిక్ రహిత గ్రామ పంచాయతీ గా పర్చూరు తీర్చిదిద్దుట తమ వంతు సహకారం అందిస్తామని, పారిశుద్ధ్యం కి సంబంధించిన పారిశుద్ధ్య కార్మికులకు పలు సూచనలు చేశారు. ఈ గ్రామ సభ డిప్యూటీ ఎమ్ పి డి ఒ ఎమ్. శ్రీనివాసరావు, ఏ పి ఒ, రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్. షంషుద్దీన్ , పంచాయతీ కార్యదర్శి ఎ. మస్తాన్ రావు , పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## నేడు ఉరుసు మహొత్సవం

బాపట్ల, మేజర్‌న్యూస్: సంతమాగులూరు, ఏల్చూరులోని హజరత్ కాలే మస్తాన్ షా వలియా 134వ ఉరుసు మహొత్సవానికి ఏర్పాటు చేసినట్లు దర్గా నిర్వాహకులు షేక్. కాలేషావలి, మహబూబ్ బాషా సోమవారం తెలిపారు. 6వ తేదీ మంగళవారం ఉరుసు, అదేరోజు రాత్రి 7గంటలకు భారీ ఎత్తున అన్నసంతఅబశ్రీశ్రీ?పణతో పాటు 7వ తేదీ బుధవారం దీపారాధన కార్యక్రమాలు జరుగుతాయని పేర్కొన్నారు. ఈసందర్భంగా దర్గా వద్ద ఆట గుర్రాలతో ప్రదర్శన, ఊరేగింపు, తీన్ మార్ తో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇప్పటికే దర్గాకు రంగులు వేయించి, విద్యుత్ లైటింగ్, డెకరేషన్ చేసి వేడుకలకు సిద్ధం చేశారు. కావున ఈ ఉరుసు ఉత్సవాలను కులమతాలకు అతీతంగా భక్తులు అందరూ విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు.

# ఉపాధి హామీ పనుల్లో మొక్కలు నాటించాలి : కలెక్టర్

**సూర్య ప్రతినిధి బాపట్ల**



ఉపాధి హామీ పనులలో భాగంగా చెరువు కట్టలు, రహదారుల వెంట విరివిగా మొక్కలు నాటించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ఉపాధి హామీ పథకం అభివృద్ధి పనుల అమలు తీరుపై అనుబంధ శాఖల జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులతో సోమవారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. చెరువు కట్టలపై ఖచ్చితంగా కొబ్బరి మొక్కలు నాటాలని కలెక్టర్ చెప్పారు. అధిక పోషకాలు, బహుళ ప్రయోజనా లున్న 23,599 మునగ మొక్కలను 95 ఎకరాలలో నాటించడం లక్ష్యంగా నిర్దేశించామన్నారు. 541.69 ఎకరాలలో ఉద్యాన పంటలు వేయాలని లక్ష్యం కాగా, ప్రస్తుతం 387.49 ఎకరాలలోనే పంటల సాగయ్యాయన్నారు. మిగిలిన 154.2 ఎకరాలలో ఉద్యాన పంటలు సాగు త్వరగా పూర్తి చేయాలన్నారు. మరుగుదొడ్ల నుంచి వచ్చే మరుగునీరు భూమిలోకి పంపే గుంతలు, నీటి కుంటలు గ్రామాలలో 36,640 లక్ష్యం కాగా త్వరగా నిర్మించాలన్నారు. వర్మీ కంపోస్ట్ ఎరువుల తయారీ యూనిట్లు విరివిగా నిర్మించాలన్నారు. జల శక్తి అభియాన్ కింద చేపట్టిన పనులు త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. నిరుపేదలకు ఉపాధి చూపాలని ఆదేశించారు. కూలి పనుల గుర్తింపు, పనుల కేటాయింపులు వేగంగా చేయాలన్నారు. కూలి పనుల కేటాయింపులలో వేటపాలెం, నిజాంపట్నం మండలాలు 17.95 శాతమే పురోగతి ఉండడం ఏమిటని అధికారులను నిలదీశారు. లక్ష్యలను చేరుకోవాలని ఆదేశించారు. స్వర్ణాంధ్ర కే పి ఐ సి కార్యక్రమాలలో 50.47శాతమే వేమూరు మండలం, కొల్లూరులో 55 శాతమే పురోగతి సాధించడం ఏమిటని ప్రశ్నించారు. 453 గోకులాల షెడ్ ల నిర్మాణాలు లక్ష్యం కాగా, 310 గోకులాలు నిర్మించాలని మిగిలినవి త్వరగా పూర్తి చేయాలన్నారు. రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ కింద 12 భవనాలు నిర్మించాలని అధికారిక మంజూరు ఉత్తర్వులు వచ్చినప్పటికీ పనులలో పురోగతి లేకపోవడం ఏమిటని ప్రశ్నించారు. భవన నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలన్నారు. గృహ నిర్మాణాలకు 90 రోజుల పని దినాలు కచ్చితంగా కల్పించాలని కలెక్టర్ సూచించారు.



## పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కొనగానివారిపాలెంలో సోమవారం మీ భూమి మీ హక్కు గ్రామసభ జరిగింది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎల్.నారాయణ రెడ్డి రీ సర్వే రైతులకు సంబంధించి భూములు విస్తీర్ణాలను పక్కాగా ఆన్లైన్ నమోదు చేసి 47 మంది రైతులకు నూతన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు గ్రామ సర్పంచ్ నాదెండ్ల మల్లయ్య వీఆర్వో కే.రవికుమార్, పంచాయతీ అభివృద్ధి అధికారి ఆర్.జ్యోతి, గ్రామ టిడిపి నాయకులు నాదెండ్ల ఆంజనేయులు, చుండూరి శ్రీనివాసరావులు గ్రామ సర్వేయర్ అనూష, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాల విభజనలో సాంకేతికత లేదు

**-మాజీ ఎమ్మెల్యే కోన**

బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో జిల్లాల పునర్విభజనలో సాంకేతికత లేదని మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి పేర్కొన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో కోణా రఘుపతి మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని విభజన చేపడితే కూటమి ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసమే పునర్విభజన చేసిందన్నారు. పార్లమెంట్ నియోజకవర్గానికి ఒక జిల్లాగా చేయటం వలన నీతి ఆయోగ్ నుంచి నిధులు విడుదల వాటి సఫలీకృతం చేసేందుకు వీలు ఉంటుందనే మంచి ఆలోచనతో వేపచెను చేశారని గుర్తు చేశారు. బాపట్ల జిల్లా నుంచి అద్దంకి నియోజకవర్గాన్ని తొలగించటం చాలా బాధాకరమన్నారు. నీతి ఆయో ప్రాధాన్యత చూసినప్పుడు సంతనూతలపాడు నియోజకవర్గం బాపట్ల జిల్లాలోకి రాలేదని కొద్దిపాటి ఆలోచన చేసినప్పటికీ ఒంగోలుకు చుట్టుపక్కల ఉండటంతో అలా చేయాల్సి వచ్చింది అన్నారు. సమావేశంలో పార్టీ పట్టణ మండల అధ్యక్షులు కాకిత సుధీర్ బాబు మరుపురోలు ఏడుకొండల రెడ్డి ఉయ్యూరు లీల శ్రీనివాస్ రెడ్డి నాయకులు దేవునికి ఇష్టమూర్తి మోర్ల సముద్రాల గౌడ్ లక్ష్మ రాఘవ మహమ్మద్ హుస్సేన్ ఇమ్మడి చెట్టి శ్రీనివాసరావు ఇనగలూరి మాల్యాద్రి తన్నీరు అంకమ్మరావు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి నేత రోజా క్షమాపణలు చెప్పాలి: సోమరవుతు అనూరాధ



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: జనసేన కార్యకర్తలు,నాయకులపై మాజీ మంత్రి రోజా చేసిన అనుచిత వ్యాఖ్యలు తగవని జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి సోమరవుతు అనూరాధ వాక్యానించారు. సోమవారం భట్టిప్రోలు విలేకరులతో ఆమె పత్రిక ముఖంగా మాట్లాడుతూ కలియుగ వైకుంఠనాథుడు శ్రీ వెంకటేశ్వరుని దర్శనార్థం మంత్రిగా అధికారంలో ఉన్నప్పుడు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని,ఇబ్బడి, ముబ్బడిగా భక్తుల వద్ద నుండి లక్షలకు లక్షలు దండుకొని దైవ దర్శనం కల్పించాలని అనుమతి పత్రాలతో నెలలో వందల సంఖ్యలో భక్తులను దైవదర్శనానికి తీసుకువచ్చి, టిటిడి పాలకమండలిని తను ఇష్టారాజ్యంగా వాడుకున్నారన్నారు. ఆవేశం రాష్ట్రంలోని అందరికీ తెలిసిన విషయమే!వచ్చిన సొమ్ముల టతో తన ఇంట్లో వారికి తాహతకు మించిన కారులను, పుట్టిన రోజులకు గిఫ్టులుగా ఇవ్వడం, ఇంట్లో వాళ్లు కోరిన వెంటనే సినీ డాన్స్ మాస్టర్లతో..గోవా, స్విట్జర్లాండ్, నడా,యూరప్ ట్రిప్పులకు వెళ్లడం, అక్కడ చెడ్డీలు బికినీలు వేసుకొని తిరగడం...జబర్దస్త్ స్టేజీలపై,పండుగ రోజుల్లో టీవీ షో లలో అత్యంత జుగుప్సాకరమైన బట్టలు కట్టి కుప్పిగంతులు వేయడం..చేశారని వారు ఈ సందర్భంగా తెలియజేసారు. ప్రస్తుతం జనసైనికులు జెండాలు మోసే వారుగా నీకు కనిపించారా? పచ్చకామెర్లు వచ్చిన వారికి లోకమంతా పచ్చగానే కనిపిస్తుంది అన్న నా నుడి నీవు నిజం చేస్తున్నావ్ రోజమ్మ!అని ఆమె విమర్శించారు.

## పీజీఆర్ఎస్‌లో అర్జీలు స్వీకరించిన ఆర్డీవో



వేటపాలెం, మేజర్‌న్యూస్ : చీరాల రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రజల సమస్యల పరిష్కారానికి సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం చీరాల రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రశేఖర్ నాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలకు సంబంధించి అర్జీలను సమర్పించారు. చీరాల మండలం కొత్తపాలెం గ్రామంలో సాగు భూములను ఫ్రీ హోల్డ్ నుంచి తొలగించాలని, ఆర్టీసీ కొరియర్ పార్సిల్ మిస్ అయిన విషయమై న్యాయం చేయాలని, చీరాల అర్బన్ పరిధిలో నివేశన స్థలాలు మంజూరు చేయాలని, చిన్నగంజాంలో తమ స్థలాన్ని ఇతరులు అక్రమంగా ఆక్రమించారని, వాడరేవు పంచాయతీ మార్కెట్ వేలం పాట ధరావత్తు చెల్లించాలని కోరుతూ పలు అర్జీలు అందాయి. సమర్పించిన అర్జీలన్నింటినీ పీజీఆర్ఎస్‌లో నమోదు చేసి, పరిష్కార చర్యల కోసం సంబంధిత శాఖల అధికారులకు పంపించినట్లు ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు తెలిపారు. ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు చీరాల ఆర్డీవో కార్యాలయంలో పీజీఆర్ఎస్ నిర్వహించబడుతు ందని, ఆయా శాఖల డివిజనల్ స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం వేటపాలెం తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు పాల్గొని ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వేటపాలెం తహశీల్దార్ గీతారాణి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## కూటమి నిర్ణయాలు హర్షణీయం: తాతా సాయిబాబు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: గత వైసిపి ప్రభుత్వం పేద రైతుల పాలిట మరణ శాసనం గా రాసిన 22 ఏ.ఈ నామ్ భూములు పట్ల ప్రస్తుత కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు హర్షనీయమని జనతాదళ్ ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తాతా సాయిబాబు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ భూములు రీ సర్వే చేసి వాటికి ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు రైతులకు అందజేయడం సంతోషకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రైతులకు ఎంతో మేలు చేసిందని సాయిబాబా అన్నారు.నిజమైన ప్రజాస్వామ్య ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.గత ప్రభుత్వం రైతులను పట్టించుకోకుండా పలు ఇబ్బందులకు గురిచేసిందని ఆయన ఆరోపించారు.. 18 నెలల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల ఇతర వర్గాల పట్ల తీసుకుంటున్న ప్రజా సంక్షమ అభివృద్ధి కార్యక్రమాలు పట్ల సాయిబాబా హర్షం ప్రకటిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు సాయిబాబు తెలిపారు.

## భూమి సమస్యల కోసమే రెవెన్యూ క్లినిక్



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ప్రజల భూమి సమస్యలు, ఇతర రెవెన్యూ సంబంధిత ఫిర్యాదులను వేగంగా, పారదర్శకంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం రెవెన్యూ క్లినిక్ ను ఏర్పాటు చేసిందని ఆర్ డి ఓ గ్లోరియా అన్నారు.కర్లపాలెం రెవెన్యూ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్లోరియా మాట్లాడుతూ ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిస్కార వేదికలో ప్రజల నుండి భూమి తగాదాలు, పట్టా పుస్తకాలు, రీ సర్వే, ఇతర రెవెన్యూ సమస్యలపై అర్జీలు స్వీకరిస్తారు.అర్జీదారులకు కేవలం రసీదు ఇవ్వడమే కాకుండా, వారి సమస్యను ఎవరు, ఎప్పటిలోగా పరిష్కరిస్తారో తెలిపే కార్యాచరణ ప్రణాళికను తెలియజేస్తామని తెలిపారు. 4 అర్జీలు వచ్చినట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ షాకిర్ పాషా,సర్వేయర్ శ్రీరామ మూర్తి తదితరులు పాల్గొన్నారు.



## నల్లమోతువారిపాలెంలో గ్రామసభ

కర్లపాలెం, మేజర్‌న్యూస్: గ్రామాలన్ని సంక్రాంతి పండుగ నాటికి స్వచ్ఛతగా ఉండాలని డి ఎల్ డి ఓ సి హెచ్ విజయలక్ష్మ అన్నారు.కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో సమస్యల గురించి చర్చించారు. జి రామ్ జి గురించి వివరించారు. డ్వామా పిడి ఏ. విజయలక్ష్మ, ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీఓ ఐనంపూడి శ్రీనివాసరావు,ఎంపీటీసీ తాంద్ర సాంబశివరావు, మాడా శ్రీనివాసరావు, మునిపల్లే చిన్న, గరిగంటి శ్రీనివాసరావు, కార్యదర్శి షాహిమ్ సుల్తానా బేగం ,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఏకాగ్రతతో డ్రైవింగ్ చేస్తే ప్రమాదాల నివారణ

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రాంగణంలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా లారీ, టాక్సీ డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి టి.. పరంధామ రెడ్డి మాట్లాడుతూ అతివేగం ప్రమాదాలకు ప్రధాన కారణమని, ట్రాఫిక్ పరిస్థితులను గమనిస్తూ పరిమిత వేగంతో వాహనాలు నడపాలని సూచించారు.చీరాల డి.ఎస్.పి ఎండి మొయిన్ మాట్లాడుతూ డ్రైవర్ల నిర్లక్ష్యం కుటుంబాలకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తుందని హెచ్చరించారు. నిద్రమత్తు కూడా ప్రమాదాలకు కారణమవుతుందని తెలిపారు.డీఎంహెచ్‌వో డాక్టర్ విజయమ్మ డ్రైవర్లు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచిస్తూ ఉచితంగా బీపీ, షుగర్, కంటి పరీక్షలు నిర్వహించి, ప్రథమ చికిత్సపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ అధికారులు, లారీఉటాక్సీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మరియు డ్రైవర్లు పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారాకే రెవెన్యూ క్లినిక్

బాపట్ల, మేజర్‌న్యూస్: రెవిన్యూ సమస్యల పరిష్కారానికే రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ క్లినిక్ సదస్సులు నిర్వహిస్తున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. అందులో భాగంగా బాపట్ల తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం రెవెన్యూ క్లినిక్ ను మండలంలోని అన్ని పంచాయతీల వీఆర్వోలు నిర్వహించారు.బాపట్ల మండలం మరుప్రోలు వారి పాలెం గ్రామ రెవెన్యూ పరిధి నందు అర్జీ దారులు దేవరకొండ వెంకటేశ్వర్లు వారి ఖాతా నెంబర్ 2010 డిజిటల్ సైన్ కాలేదని రెవెన్యూ క్లినిక్ నందు అర్జీ అధికారులకు అందించారు. సదరు అర్జీని పరిశీలించి సమస్యను పరిష్కరించి సంబంధిత ధ్రువీకర పత్రాన్ని సోమవారం అర్జీదారుడుకు అందజేశారు.

# 'జనతా వారధి'తో జనంలోకి బిజెపి

## 'మీకోసం'లో డిఆర్వోకి బిజెపి బృందం వినతి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నిత్యం జనంలో ఉండేలా రాష్ట్ర పార్టీ ఆదేశాలతో జనతా వారధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు బిజెపి జిల్లా అధ్యక్షులు శెగ్గెం శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం ప్రకాశం భవనం వద్ద భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనతా వారధి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శెగ్గెం మీడియాతో మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు జనతా వారధి కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, వాటి పరిష్కారానికి అధికారులు ప్రజలకు వారధిగా పనిచేయాలని పార్టీ నాయకులకు సూచించినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ఈరోజు గ్రీవెన్స్ సెల్‌లో ప్రకాశం జిల్లా సముద్రతీర ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని సూచించారు. అలాగే ఒంగోలు నగరంలో అండర్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, దీని ద్వారా నగర సుందరీకరణకు, పరిసరాల పరిశుభ్రతకు తోడ్పడుతుందని పేర్కొంటూ ఈ అంశాలను ప్రభుత్వం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్. శ్రీనివాసరెడ్డి, సత్యవతి, దండు శ్రీనివాసరావు, శివాజీ యాదవ్, పెరిక లక్ష్మణ్, పిన్నింటి తిరుమలరావు, రాజేష్ వర్మ, కళ్యాణ్ రెడ్డి, సురేష్, సతీష్, దండే సాయి, దామోదర్, మహేష్, శిరీష, శారదా, పాద వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ తెలుగు మహాసభల్లో వచన కవితా సదస్సు




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రపంచ తెలుగు మహాసభల్లో మూడోరోజు సోమవారం ఉదయం గుంటూరు జిల్లాలోని సాయిబాబా టెంపుల్ ప్రాంగణంలో వచన కవిత సాహిత్య సదస్సు కళామిత్రమండలి (తెలుగు లోగిలి) సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఛందస్సుతో సంబంధం లేకుండా ప్రజల్లోకి సూటిగా, నిర్మొహమాటంగా చెప్పగలిగేదే అసలైన వచన కవిత్వం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రసరాజు (తణుకు) ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభ ఉపన్యాసం చేశారు. అనంతరం విశిష్ట అతిథిగా హాజరైన నరసం రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు తేళ్ల అరుణ స్త్రీల గురించి పురుషులు అద్భుతంగా రాసిన కవిత్వం మీద మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా ముద్దు వెంకట లక్ష్మీ, బెంగుళూరు, నడిపల్లి సుబ్బలక్ష్మి, న్యూఢిల్లీ, వక్తలుగా సాధనాల వెంకట స్వామి నాయుడు, డా.రావి రంగారావు, సరికొండ నరసింహరాజు తదితరులు పాల్గొని కవిత్వాన్ని ఎలా రాయాలి, ఎలా చదవాలి, నవతరానికి ఎలాంటి సందేశం ఇవ్వాలో వివరించారు. చివర్లో డా. కందేపి రాణిప్రసాద్ విరచిత సైన్స్ కథలు పుస్తకాన్ని ఆవిష్కరించారు. తర్వాత నిర్వాహకులు సదస్సులో పాల్గొన్న అతిథులు, వక్తల్ని ఘనంగా సత్కరించారు. 3వ ప్రపంచ తెలుగు మహాసభలను విజయవంతంగా నిర్వహించిన డా.గజల్ శ్రీనివాసును, రెడ్డప్ప ధవేజీని అందరూ మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు.

## ఆర్.ఎల్.పురంలో "స్వచ్ఛ సంక్రాంతి - వికసిద్భారత్ జీ రామ్ జీ"గ్రామసభ




చీమకుర్తి, మేజర్‌న్యూస్: ప్రజల భాగస్వామ్యంతోనే పరిసరాలు స్వచ్ఛత ప్రాంత అభివృద్ధి సాధ్యమవుతుందని ఈ దిశగా అందరూ సహకరించాలని ఆర్ ఎల్ పురం సర్పంచ్ పి.రమణమ్మ పేర్కొన్నారు. సోమవారం చీమకుర్తి మండలంలోని ఆర్.ఎల్.పురం గ్రామంలో స్వచ్ఛ సంక్రాంతి, వికసిత్ భారత జీ రామ్ జీ గ్రామసభ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పంచాయతీ అభివృద్ధి అధికారి జి నరేంద్ర మాట్లాడుతూ గతంలో ఉన్న ఉపాధ్యాయుల పథకానికి వికసిత భారత్ జీ రామ్ జీ పథకంగా పేరు మార్చారని, జాబ్ కార్డు కలిగిన వారికి ఏడాదికి గరిష్టంగా ఇప్పటివరకు వంద రోజులు పని దినాలు కల్పిస్తుండగా, ఇకపై 125 రోజులు కల్పించాలనే ఉద్దేశ్యంతో మంచి కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈనెల 10వ తేదీ వరకు స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కె. శ్రీధర రావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు భూ సర్వే పాసుపుస్తకాల పంపిణీ



పొదిలి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని తుమ్మగుంట గ్రామంలో రైతులకు నూతన పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. భూ రీసర్వే ప్రక్రియలో భాగంగా గతంలో ఉన్న పాత పాసుపుస్తకాలను సేకరించి, వాటిలోని పేర్ల తప్పులను సవరించి, పారదర్శకమైన నూతన పుస్తకాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తహసిల్దార్ ఎంవీ కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ రైతుల భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ రీసర్వే చేపట్టిందని, తప్పులేని రికార్డుల ద్వారా రైతులకు భూ భద్రత చేకూరుతుందని తెలిపారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దోర్నాల అంజిరెడ్డి, మాదాలవారి పాలెం సొసైటీచైర్మన్ యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మార్కాపురం నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు పాశం నరసింహరాజు, మండల నాయకులు మీగడ శ్రీనివాసరెడ్డి, బీరం గోపాల్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు. నూతన పాసుపుస్తకాలు అందుకున్న రైతులు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు.




## రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ

పంగులూరు, మేజర్‌న్యూస్: ఈ సర్వే జరిగిన గ్రామాలలో రాజముద్రతో నూతనంగా పట్టాదారు పాసు పుస్తకాలను అందజేస్తున్నట్లు మండల తాసిల్దార్ సింగారావు అన్నారు. మండలంలోని కోటపాడు లో పట్టాదారుపాస్ పుస్తకాల పంపిణీలో ఆయన పాల్గొన్నారు. రైతులు గతంలో తమ వద్ద ఉన్న పాస్ పుస్తకాలను ఇచ్చి కొత్త పాస్ పుస్తకాలను తీసుకోవాల్సిందిగా కోరారు. ప్రభుత్వ రాజముద్రతో 1090 పట్టాదారు పాస్ పుస్తకాలుకు గాను 82 పాస్ పుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కోటపాడు సహకార సంఘం అధ్యక్షులు రావుల సింగరకొండ, నాయకులు గడ్డం నాగేశ్వరరావు, జి కోటి స్వామి, రామకృష్ణ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన



సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని కొప్పరం గ్రామంలో ఎస్సీ కాలనీ నుండి బీసీ కాలనీ వరకు 40 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించబోతున్న సిసి రోడ్ల నిర్మాణానికి సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తేలప్రోలు రమేష్ బాబు మండల టిడిపి అధ్యక్షులు చేపూరి వాసు రెడ్డి లు సోమవారం శంకుస్థాపన కార్యక్రమాన్ని ప్రారంభించారు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు ఈ సందర్భంగా గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గుంజి శ్రీను కాశీ విశ్వనాథం షేక్ సుభాని మొగిలి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ స్మశాన వాటిక స్థలం పరిశీలన



పంగులూరు, మేజర్‌న్యూస్: విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాల మేరకు టి. తెక్కిళ్లపాడు గ్రామంలో సోమవారం తాసిల్దార్ పి.సింగారావు స్మశాన వాటికను తనిఖీ నిర్వహించారు. మండలంలోని టి. తక్కిళ్లపాడు గ్రామానికి చెందిన ముస్లిం కమ్యూనిటీ వాసులకు 113/1 సర్వేనెంబర్ గల స్థలాన్ని, అదే గ్రామానికి చెందిన ఎస్సీ కమ్యూనిటీ వాసులకు 69 సర్వే నంబర్ స్థలాన్ని స్మశాన వాటికను పరిశీలన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పి. పిచ్చి రెడ్డి గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## రేపు బహిరంగ ప్రజావేదిక

చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండల పరిషత్ కార్యాలయంలో 7వ తేది బుధవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పై బహిరంగ ప్రజావేదిక నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో కే రాఘవేంద్ర తెలిపారు. చీమకుర్తి మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో 1-4-2024 నుండి 31-3-2025 వరకు మధ్య కాలంలో జరిగిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ బృందం 20-11-25 నుండి 31-12-2025 వరకు తనిఖీ నిర్వహించిన ఆయా గ్రామ పంచాయతీలలో తనిఖీ బృందం గుర్తించిన అంశాలపై 7వ తేదీ బహిరంగ ప్రజా వేదిక నిర్వహించడం జరుగుతుందని, కావున బహిరంగ ప్రజావేదికకు ప్రజా ప్రతినిధులు మరియు హాజరు కావాలని ఎంపిడీవో కే రాఘవేంద్ర ఒక ప్రకటనలో తెలిపారు.

## మొక్కజొన్న సాగుపై రైతులకు శిక్షణ



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని తాడివారిపల్లి గ్రామంలో మొక్కజొన్న రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై, పంటమార్పిడిపై శిక్షణకార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి పి.జ్యోత్స్న దేవి నిర్వహించారు. గతంలో పొగాకు పంటసాగు చేసిన రైతులందరూప్రత్యామ్నాయ పంటగా ఈసంవత్సరం రబీ సీజన్‌లో మొక్కజొన్న సాగుకు మొగ్గు చూపారు. గత సంవత్సరం పొగాకు రైతులు ఎదుర్కొన్నటు వంటి సమస్యల దృష్ట్యా, రైతులందరూ మొక్కజొన్న సాగుపై దృష్టి సారించాలని తద్వారా అధికలాభాలను పొందాలని ఆమె తెలిపారు. కార్యక్రమంలో తాడివారిపల్లి గ్రామ సర్పంచ్ జాన్ రత్నం, పంచాయతీ సెక్రటరీ, వీఆర్వో, ఏఈఓ దేవేంద్ర గౌడ్, వెంకటేశ్వరరెడ్డి, తాడివారిపల్లి గ్రామ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ జి రామ్ జి గ్రామసభలో ఎస్టిఆర్



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని నందనవనం గ్రామపంచాయతీ నందు సోమవారం వికసిత్ భారత్ జి రామ్ జి గ్రామసభ కార్యక్రమంలో ప్రజలకు అభివృద్ధి పనుల గురించి వివరిస్తూ కూలీలకు పని వివరాలను తెలుపుతూ అవగాహన కల్పించారు. రానున్న రోజుల్లో మన ప్రభుత్వం చేసే అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు గుర్తించి అభివృద్ధి వైపు అడుగులు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హనుమంతునిపాడు మండల అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, ప్రకాశంజిల్లా పార్లమెంట్ ఉపాధ్యక్షులు చీకటి వెంకటసుబ్బయ్య, దేవిరెడ్డి రాజారామిరెడ్డి, నీటి సంఘం చైర్మన్ పెన్నా గురవయ్య, గ్రామ సర్పంచ్ పరిశపోగు కృపారావు, పంచాయతీ సెక్రెటరీ రాజేష్, మాజీ ఎంపిటిసి కొండమల కృపయా, నాయకులు, కార్యకర్తలు, ఉపాధి కూలీలు, గ్రామపంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్:మండలంలోని తిమ్మాపురం గ్రామంలో కనకదుర్గమ్మ అమ్మవారికి సోమవారము ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిమ్మాపురం గ్రామ ప్రజలందరూ కలిసి ఐకమత్యముతో అమ్మవారికి ప్రత్యేకపూజ నిర్వహించి గ్రామంలో పిల్లా పాపలు చల్లగా ఉండాలంటూ ప్రజ లందరూ, పశుసంపద సుఖ సంతోషాలతో ఉండాలంటూ కనక దుర్గమ్మ అమ్మవారికి గ్రామస్తులుపూల మాలలతో నూతన వస్త్రాలతో పసుపు కుంకుమతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# డిప్యూటీ ఎంపిడివోగా పదోన్నతి పొందిన శ్రీరాములుకు సత్కారం

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం ఈస్ట్ బాపట్ల గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తూ డిప్యూటీ ఎంపిడివో గా పదోన్నతి పొంది బాపట్ల మండల స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు అధికారి గా నియమితులైన పల్నాటి శ్రీరాములు ని సోమవారం ఈస్ట్ బాపట్ల గ్రామ పంచాయతీ లోని నందిరాజుతోట స్వర్ణ గ్రామ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర టిడిపి కల్లు గీత కార్పోరేషన్ మాజీ ఛైర్మన్ తాతా జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ ఈస్ట్ బాపట్ల పంచాయతీ లో సొంత ఆదాయ వనరులు పెంపుదలకు కృషి చేసి ప్రజలకు ప్రభుత్వ సంక్షమ పథకాలు అమలు చేయడంలో నిజాయితీ గా, అంకిత భావంతో పని చేసిన పల్నాటి శ్రీరాములు అన్నారు. నందిరాజు తోట, హైదర్ పేట నందు ప్రత్యేక పారిశుద్ధ్య పనులు నిరంతరం పర్యవేక్షంచడం, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని సమర్ధవంతంగా నిర్వహిస్తూ



ఘన, ద్రవ వ్యర్థాల తొలగింపు, వర్మీ కంపోస్టు తయారీ, ఇంటి పన్నులు నూరుశాతం వసూలు , రోడ్ల మరమ్మతులు, విద్యుత్ సౌకర్యం తదితర గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో శ్రీరాములు చురుకైన పాత్ర పోషించారని జయప్రకాష్ నారాయణ కొని యాడారు. యంపిడీవో బాబురావు మాట్లాడుతూ అన్ని రకాల ప్రభుత్వ సర్వేలు, సూపర్ సిక్స్ పథకాలు అమలు, గ్రామ సచివాలయం లో ఆధార్ సేవలుతో పాటు గ్రామ ప్రజలు తో ప్రేమాస్ప దంగా మెలుగుతూ అందరి ఆదరాభిమా నాలను శ్రీరాములు చూరగొన్నారని, ఇప్పుడు స్వర్ణ గ్రామ డిప్యూటీ ఎంపిడివో గా తన సేవలను మరింత విస్తృతంగా, సమర్ధ వంతంగా నిర్వహించాలని సూచించారు. గ్రామ పెద్దలు, అధికారులు, గ్రామ సచివాలయం ఉద్యోగులు, అంగన్ వాడీ, ఆశా కార్యకర్తలు పంచాయతీ సిబ్బంది శ్రీరాములు కి నూతన వస్త్రాలు బహూ కరించి శాలువా, పూలమాలలు, పుష్ప గుచ్చాల తతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ బాపట్ల పంచాయతీ కార్యదర్శి వి. శీనయ్య, సంగం డెయిరీ డైరెక్టర్ మరీదు వెంకటేశ్వర్లు, తెలుగు దేశం పార్టీ బాపట్ల మండల ప్రధాన కార్యదర్శి కందుల బాలకోటేశ్వరరావు, జర్నలిస్టు సముద్రం శ్రీనివాస్, అద్దంకి శ్రీనివాసరావు, బొలగాని శ్రీనివాసులు ,చలమయ్య, కరి మీరయ్య, నక్కా జయశీలరావు, పీటా రవీంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



## పారిశుధ్యం మెరుగుకు ప్రత్యేక చర్యలు

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలో పారిశుధ్యం మెరుగుకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు మునిసిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్ అన్నారు. సోమవారం కనిగిరి పురపాలకసంఘము పరిధిలోని గార్లపేట రోడ్డు, శివనగర్ కాలని, ఇందిరాకాలని తదితర ప్రాంతాలను మున్సిపల్ కమీషనర్ ,పట్టణ టీడీపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్ సందర్శించారు. ఈ సందర్భంగా కమీషనర్ శ్రీధర్ మాట్లాడుతూ ప్రజలకు పారిశుధ్యం, నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆయా ప్రాంతాల్లో కాలువలు శుభ్రం చేయబడుతున్నాయా, మురుగు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకుంటున్నారా అనే అంశాలను శానిటరీ ఇన్స్పెక్టర్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్య నిర్వహణ మరింత మెరుగుపడేలా శానిటరి సెక్రటరీలు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం తీగలగొందిలో గల అన్నా క్యాంటీన్ ను సందర్శించి అక్కడి ఆహార నాణ్యత, పరిశుభ్రత, వసతుల నిర్వహణను పరిశీలించారు. పేదలకు తక్కువ ధరకు నాణ్యమైన భోజనం అందించడమే లక్ష్యంగా అన్నా క్యాంటీన్ పనిచేయాలని సూచించారు. కమీషనర్ వెంట శానిటరి ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, మునిసిపల్, సచివాలయ సిబ్బంది తదితరున్నారు.



## దొడ్డిచింతల గ్రామసభలో సానికొమ్ము బ్రహ్మారెడ్డి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలం దొడ్డి చింతల గ్రామపంచాయతీలో వికసిత్ భారత్ జి రామ్ జి కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దొడ్డి చింతల గ్రామపంచాయతీ సర్పంచ్ సాని కొమ్ము బ్రహ్మారెడ్డి, గాదె జయరాం రెడ్డి, సానికొమ్ము నారాయ ణరెడ్డి, సండూరి వెంకటేశ్వర్లు, తాళ్లూరు గురవయ్య, కొర్రు బాబు, గోన సౌలు, మొనపాటి నారాయణ, గుమ్మా నాగురు, పంచాయతీ సెక్రటరీ వెంకటేశ్వర్లు, దొడ్డి చింతల ఫీల్డ్ అసిస్టెంట్ దావీదు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పరిశుభ్రతతోనే ప్రజలకు గౌరవం: ఎంపిడివో



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండలంలోని పల్లెలన్నింటిలో 'స్వచ్ఛ సంక్రాంతి వికాసిత్ జీ రామ్ జీ' గ్రామసభలు సోమవారం సందడిగా జరిగాయి. ప్రతీ గ్రామ సచివాలయంలో జరిగిన ఈ కార్యక్రమాలకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై స్వచ్ఛత, సంక్రాంతి ఏర్పాట్లపై చురుకైన చర్చలు జరిపారు. గ్రామసభలకు ఎంపీడీవో మరియదాసు, డిప్యూటీ ఎంపీడీవో హనుమంతరావు, సచివాలయం డిప్యూటీ ఎంపీడీవో చక్రవర్తి, ఎపివో మోషే, పంచాయతీ సెక్రటరీ ఆత్మనాయుడు, వెంకటేశ్వర్లు, అంజిరెడ్డి విభిన్న విభాగాల సచివాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు, మహిళలు ప్రతినిధులు పాల్గొన్నారు.

**ప్రజా సమస్యల సేకరణ వెంటనే స్పందన**

గ్రామసభలో ప్రజలు తమ సమస్యలు, అభ్యర్థనలు, సూచనలు ముందుకు తెచ్చారు. ప్రధానంగా కాలువల శుభ్రత తాగునీటి సరఫరా, వీధులపై మురుగు నిల్వ సమస్య, గృహాల్లో చెత్త సేకరణ లోపాలు పండుగకు సంబంధించిన రహదారి మరమ్మతులు ఎంపీడీవో మరియదాసు ఈ అంశాలన్నింటిని శ్రద్ధగా నమోదు చేయించి, వెంటనే పరిష్కారానికి సంబంధించిన శాఖలతో సమన్వయం చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామసభలో గ్రామీణ పరిశుభ్రతలో మహిళల పాత్రను వివరించారు. సంక్రాంతి సమయంలో శుభ్రత డ్రైవర్లు, అవగాహన ర్యాలీలు వంటివి చేపట్టేందుకు ముందుకొచ్చారు. సంక్రాంతి ఏర్పాట్లపై ప్రత్యేక చర్చ రాబోయే సంక్రాంతి సంబరాలు సురక్షతంగా జరిగేలా పోలీస్ పరిశు భ్రత విభాగాల సమన్వయం రంగవల్లి, గోబెమ్మ పోటీల నిర్వహణ పశుసంపదకు వైద్యశిబిరాలు పండుగ రద్దీని దృష్టిలో ఉంచి రోడ్ల శుభ్రత వంటి అంశాలపై సవివర చర్చలు జరిగాయి.

## ఉపాధి హామీ పథకం కొత్త చట్టాన్ని రద్దు చేయాలి



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని (ఎం.జి.యన్.ఆర్.ఇ జి.ఎ)ని రద్దుచేసి విబిజి రామ్ జి పేరుతో తీసుకొచ్చిన కొత్త చట్టం రాష్ట్ర ప్రభుత్వాల మీద భారం మోపుతూ, పేదల పొట్ట కొట్టేందుకు ఉద్దేశించిందని వ్యవసాయ కార్మిక సంఘం ప్రకాశం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు అన్నారు. మండలంలోని ఎనికపాడు గ్రామ సచివాలయంలో సోమవారం గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ పాత చట్టంలో ఉపాధి హామీకి కేటాయించే నిధులలో 90 శాతం కేంద్ర ప్రభుత్వం భరించేదని, రాష్ట్రాలు దానికి కేవలం 10 శాతం మాత్రమే తోడు చేసేవని అన్నారు. కొత్త చట్టం ప్రకారం 60 శాతం మాత్రమే కేంద్రం కేటాయిస్తే, మిగిలిన మొత్తం రాష్ట్రం భరించాలని నిర్ణయించారని తెలిపారు. తీవ్రమైన అప్పులతో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలు ఈ చట్టానికి నిధులు కేటాయించలేక అమలు చేయటం కష్టంగా మారుతుందని అన్నారు.

## కూటమి ప్రభుత్వంలో పేదల ఆరోగ్యానికి పెద్దపీట

గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో కూట మి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో ప్రజా సంక్షమమే ధ్యేయంగా పాలన సాగుతోందని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తు ముల అశోక్ రెడ్డి అన్నారు. సోమవారం గిద్దలూ రు పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన 13వ విడత చెక్కులను లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా నియోజ కవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 32 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 14,23, 877లు విలువైన ఆర్థిక సహాయ చెక్కులను ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. ఈ సందర్భ ంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లా డుతూ ముఖ్య మం త్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, ఆప దలో ఉన్న ప్రతి పేదవా డికి అత్యుత్తమ వైద్యం అందేలా ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ చెక్కులు ఆర్థికంగా ఎంతో ఊరట నిస్తాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

వేటపాలెం మేజర్‌న్యూస్: వేటపాలెం దేవల మనుబ్రహ్మ దేవాంగ సంక్షమ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర కాలగమనిని మాజీ జడ్పీటీసీ పసుమర్తి వెంకట సుబ్బారావు సోమవారం ఆవిష్కరించారు. మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామంలో ఉన్న పునుగు రామలింగేశ్వర స్వామి ఆలయ కళ్యాణ మండపంలో ఈ కాలగమని ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవల మనుబ్రహ్మ దేవాంగ సంక్షమ సంఘం అధ్యక్షులు వొలుకుల మోహనరావు, కార్యదర్శి యారాసు అరుణబాబు, కోశాధికారి బూసం శ్రీనివాసరావు, బాపట్ల జిల్లా దేవాంగ సంఘం అధ్యక్షులు కుర్మా రాహుల్‌జీ, మాజీ జడ్పీటీసీ పృధివి అరుణ, చల్లా రామారావు, యారాసు గణపతి, పృధివి రమేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామ పెద్దశెట్లు, దేవాంగ సంఘీయులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## కమిషనర్‌ను కలిసిన టీడీపి నేతలు

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి మున్సిపల్ నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన పి.శ్రీధర్ బాబు ను పట్టణ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ ఆధ్వర్యంలో 20 వార్డుల అధ్యక్షులు, అనుబంధ సంఘల అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జులు, బూత్ ఇన్చార్జుల్లు, ఎస్ ఎస్ సభ్యులు, సీనియర్ నాయకులు, పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ సంధర్భంగా పట్టణంలోని ప్రధాన సమస్యలను మున్సిపల్ కమీషనర్ దృష్టికి తీస్కుల్లి పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు . ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు తమ్మనేని వెంకటరెడ్డి ,కొలిపర్తి మారుతీ కుమార్ ,షేక్ అహ్మద్ ,నీలిశెట్టి ఆంజినాయుడు ,కొట్టే నాగ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## కట్టకిందపల్లిలో వివాహిత అనుమానాస్పద మృతి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మార్కాపురం జిల్లా వెలిగండ్ల మండలం, గుడిపాటిపల్లి పంచాయతీలోని కట్టకిందపల్లి గ్రామానికి చెందిన నాగలక్ష్మ (33) సోమవారం మధ్యాహ్నం అనుమానస్పద రీతిలో మృతి చెందింది వెలిగండ్ల ఎస్సై కృష్ణ పావని తెలిపిన వివరాల మేరకు అద్దంకి నియోజకవర్గానికి చెందిన దూదేకుల సేనావలి ఒంగోలు నందు ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం ఇతను కట్టకింద పల్లె నందు వ్యవసాయ రిత్యా పొలం కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నారని అందులో భాగంగానే ఆమెతో వివాహేతర సంబంధం ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. మృతురాలికి ఇద్దరు కుమారులు ఒకరికి 9 సంవత్సరాలు కాగా మరొకరికి 6 సంవత్సరాల వయసు ఉన్నట్లు ఆమె తెలిపారు. డి.ఎస్.పి సాయి యశ్వంత్ ఈశ్వర్, సీఐ మాకినేని శ్రీనివాసరావు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆమె తెలిపారు అపస్మారక స్థితిలో ఉన్న దూదేకు సేనావళిని కనిగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్టు ఎస్సై కృష్ణ పావని తెలిపారు.



## వివాహ మహోత్సవంలో అన్నా

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మార్కాపురం మండలం కొండేపల్లి గ్రామ వాసి షేక్ మహమ్మద్ ఖాశిం, సైదాబి కుమార్తె వివాహ మహోత్సవం మార్కాపురం పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపం నందు జరగగా షేక్ అమీర్ సాహెల్‌ని ఆశీర్వదించిన గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



## ఇంటింటా స్వదేశీ ప్రతి ఇంటా స్వదేశీ ఆత్మ నిర్భర భారత్ బిజెపి నాయకులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణ బిజెపి అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో గిద్దలూరు పట్టణములో ముఖ్య అతిథిగా ఏలూరి రామ చంద్రా రెడ్డి రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జెవి నారాయణ ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. పట్టణ బిజెపి ఆఫీస్‌లో ఏలూరి రామ చంద్రా రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటా స్వదేశీ వస్తువులు వాడాలని తద్వారా ఆర్థిక వ్యవస్థను అభివృధి జరగడానికి అవకాశం ఉందని అని అందరికీ ఈ నినాదం తెలియ చేయడము జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, మాజీ జిల్లా ఎస్ సి ప్రధాన కార్యదర్శి మట్టే మల్ల పుల్లయ్య,సీనియర్ నాయకులు _ చంద్ర మోహన్,పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు,జిల్లా మాజీ కార్యదర్శి ఎం శ్రీనివాసులు,భూపాల్,రమేష్, సుబ్రమణ్యం, రఘు పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి




హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని హాజీపురం పంచాయతీలో వికసిత్ భారత్ రామ్ జి రామ్ గ్రామసభ సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జ్ గాయం తిరుపతిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడం జరిగింది కనిగిరిని కనకగిరిగా మార్చేందుకు మన డైనమిక్ లీడర్ కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అహర్నిశలు శ్రమించి పోరాడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గాయం రామిరెడ్డి, గాయం సుబ్బారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్ళు అరెస్టు



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని ఈతముక్కల గ్రామంలో సోమవారం ఎస్సై వేముల సుధాకర్ పేకాటరాయుళ్లపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. దాడుల్లో నలుగురు పేకాట రైలు దొరికినట్లు తెలిపారు వారి వద్ద న నుంచి రూ 4510 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి దొరికిన నగదును కోర్టుకు అప్పజెప్తామని ఎస్సై వేముల సుధాకర్ తెలియజేశారు.

## అనుమానాస్పదస్థితిలో యువకుడి మృతి

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండలం పాదర్తి గ్రామానికి చెందిన గువ్వల గరటయ్య (28) తండ్రి చిన్న సుబ్బారావు ముదిరాజు కులానికి చెందిన వ్యక్తి పశువుల షెడ్ నందు కరెంటు వైర్‌కు ఉరి వేసుకొని సోమవారం మృతి చెందడం జరిగింది. ఈ సమాచారాన్ని అందుకున్న ఎస్సై వి సుధాకర్ హుటాహుటిన సంఘటన స్థలాన్ని చేరుకొని పరిశీలించడం జరిగింది.ఈ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్ హాస్పిటల్కు తరలిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కేసు దర్యాప్తు చేయనున్నట్లు ఆయన తెలియజేశారు.

## నూతన ప్రారంభోత్సవంలో అన్నా



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని మోక్షగుండం గ్రామ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన హవానా ఫ్యామిలీ రెస్టారెంట్ నూతన ప్రారంభోత్సవంలో పాల్గొన్న గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు, విశ్రాంత ఉపాధ్యాయులు కాకునూరి లక్ష్మరెడ్డి తనయుడు రవికుమార్ రెడ్డి ఏర్పాటు చేసిన హవానా ఫ్యామిలీ రెస్టారెంట్ నూతన ప్రారంభోత్సవంలో పాల్గొని మంచి నాణ్యమైన రుచికరమైన ఆహారాన్ని అందించి ఈ ప్రాంత ప్రజల మన్ననలు పొందాలి అని కోరిన అన్నా రాంబాబు కోరారు.

# కే.బిట్రగుంటలో రసాభాసగా గ్రామసభ

### గ్రామసభకు డుమ్మాకొట్టిన సర్పంచ్





జరుగుమల్లి, మేజర్‌న్యూస్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టకంగా గ్రామపంచాయతీలో స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామపంచాయతీ జర సురక్ష ఉపాధి హామీ చట్టం పై గ్రామాలలో గ్రామసభ జలపాలి అనే ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు ఈనెల 5వ తేదీన మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో గ్రామ సభలు జరపాలని ఎంపీడీవో 20 పంచాయతీలుగాను ఐదు పంచాయతీలకు ఒక్కొక్క అధికారిని నియమించడం జరిగింది. అదే క్రమంలో కే బిట్రగుంట గ్రామ సచివాలయంలో ప్రత్యేక అధికారిగా ఏపీఓను నియమించారు. అయితే ఉదయం 10 గంటలకు జరపాల్సిన గ్రామసభ గంట ఆలస్యం అవ్వడంతో అక్కడ చేరుకున్న ప్రజలు పంచాయతీ కార్యదర్శిని ఇంకా ఎంతసేపు అని ప్రశ్నించారు. పదకొండు గంటలకు అధికారి అక్కడికి చేరుకోవటంతో ప్రజలు ఆ అధికారిని ప్రశ్నించారు. తనకు ఐదు గ్రామాలు కేటాయించడంతో ఆలస్యం అయిందని సమాధానం ఇచ్చారు. ఇక గ్రామసభ జరపాలని అందరు సహకరించాలని ప్రత్యేక అధికారి జోష్ణ చెప్పడంతో పంచాయతీ సర్పంచిని పిలిపించండి సమస్య సర్పంచ్ల దే మా ఎస్టీ కాలనీలో ఎక్కడ మురికి అక్కడే ఎక్కడ చెత్త అక్కడే మా కాలనీ లో సంఘం అభివృద్ధి జరగలేదు అంటూ సంఘం లో యువకులు ప్రత్యేక అధికారి ప్రశ్నించగా దీంతో ప్రత్యేక అధికారి సర్పంచ్ను ఫోన్లో సంప్రదించారు. తను రావటం లేదని సమాధానం ఇచ్చారు. ఈ గ్రామంలో అన్ని సమస్యలు ఉన్నాయని అధికారులు పట్టించుకోవటం లేదని బిట్టగుంట ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు మొత్తానికి ఈ గ్రామ సభ రస బసగా సాగింది.

## మార్కాపురం జిల్లాను ఏర్పాటుచేసిన కూటమికి ధన్యవాదాలు: ఏలూరి




సూర్య ప్రతినిధి మార్కాపురం, మేజర్‌న్యూస్: వెనుకబడిన పశ్చిమ ప్రాంత ప్రజల దశాబ్దాల ఆకాంక్ష మేరకు మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కూటమి ప్రభుత్వానికి బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం పట్టణంలోని స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పశ్చిమ ప్రకాశం ప్రాంతాన్ని ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలన్న ప్రజల ఆకాంక్షను గత వైసీపీ ప్రభుత్వం విస్మరించిందని డా. ఏలూరి గుర్తుచేశారు.ఎన్నో సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలు విద్య,ఉపాధి అవకాశాల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. ఎన్నో ఉద్యమాల ఫలితంగా మార్కాపురం జిల్లా ఏర్పాటు అయిందని, ఇందులో భాగస్వామ్యమైన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు అని డాక్టర్ ఏలూరి రామచంద్ర రెడ్డి తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తంగిరాల అశోక్ రెడ్డి, చిన్నయ్య, సతీష్,డాక్టర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద ఆశయాలను యువత కొనసాగించాలి: ఎస్ఐ

నాగులప్పలపాడు, మేజర్‌న్యూస్: ప్రస్తుత యువత వివేకానందుడి ఆశయాలను ముందుకు తీస్కుళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని గౌరవ సుప్రీంకోర్టు వారి ఆదేశాల ప్రకారం వివేకానంద యొక్క జయంతి వారోత్సవాలలో భాగంగా నాగులుప్పలపాడు జడ్పీ పాఠశాలలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో సీనియర్ సివిల్ న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి షేక్ ఇబ్రహీం షరీఫ్ అన్నారు. సోమవారం నాగులుప్పలపాడు జడ్.పీ. పాఠశాల లో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమంలో న్యాయమూర్తి మాట్లాడుతూ అన్ని మండలాల న్యాయ సేవాధికార కమిటీలోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థలలోని ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థిని విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అనే అంశం మీద అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్కిల్ ఇన్స్పెక్టర్ రజియా సుల్తానా మాట్లాడుతూ తమ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని పాఠశాలలో ఈగల్ టీముల కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యారాలు కుమారి మరియు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## రప్పారప్పా అనే సంస్కృతి వైసిపికే చెల్లింది: అర్వపల్లి



బల్లికురవ, మేజర్‌న్యూస్: ప్రజలు బుద్ధి చేప్పిన వైసిపి నేతలు తీరు మార్చుకోక పోతే ఎలా అని రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి అంజనేయులు అన్నారు.ఇటీవల జగన్ పుట్టిన రోజు వేడుకల్లో జరిగిన పైశాచి కత్వం చూసి రాజకీయాలంటే ఏంటో తెలియని చిన్న పిల్లల చేత కత్తులు పట్టించి నడిరోడ్డు పై మేకపోతులను బలిస్తూ రక్తం చల్లుతూ రప్పా రప్పా అంటూ తిరగడం ఏంటని అంజనేయులు ప్రశ్నించారు. ఇది వారి విజ్ఞతకే వదిలేస్తు మన్నారు. వారి ఇంట్లో పిల్లల చేత కూడా ఇలాగె కత్తులు పట్టిస్తారా అని ప్రశ్నించారు. జగన్ తన పిల్లలను లండన్, ఇతర దేశాల్లో చదివిస్తున్నారని వారి పిల్లలు బాగుండాలి మిగిలిన వారి పిల్లలు కేసుల్లో ఇరుక్కుని జైల్లచుట్టూ తిరగాలనే రీతిలో జగన్ వ్యవహారం ఉందని అంజనేయులు మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ 18నెలల్లో పారదర్శకంగా పాలన అందిస్తూ ప్రజలు కోరుతున్నాట్లు ప్రజలకు ఉపయోగపడే పనులు చేస్తున్నామని చెప్పారు.గత వైసిపి హయాంలో అభివృద్ధిని గాలికి వదిలేసి ప్రజల సమస్యలను ఏమాత్రం పట్టించు కాలేదని ఈసందర్భంగా అంజనేయులు విమర్శిచారు.

## స్మశానాలను అభివృద్ధి పరచాలి



దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్మశానాలను అభివృద్ధి పరచాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మార్వోకు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్.కరుణానిధి మాట్లాడుతూ దర్శి పట్టణం జనాభా పెరుగుదల ఎక్కువగా ఉంటుందని ఎవరైనా చనిపోతే దహన సంస్కారాలు చేయడానికి స్మశానాలు సరిగా లేవని తెలిపారు. కురిచేడు రోడ్ లో ప్రభుత్వ ఆసుపత్రి వెనుక రోడ్డులోనే శవాలను పూడ్చిపెట్టాల్సిన దుస్థితి ఏర్పడుతుందని, అద్దంకి రోడ్డులో పుచ్చలమెట్ట వద్ద ఉన్న స్మశానం, పొదిలి రోడ్డులో ఉన్న స్మశానాల ఆక్రమణలు తొలగించి స్మశానాలకు ప్రహరీ గోడలు నిర్మించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తు జనాభా పెరుగుదలను దృష్టిలో ఉంచుకొని స్మశానాలకు ఎక్కువ స్థలం కేటాయించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ దర్శి పట్టణ కార్యదర్శి జూపల్లి కోటేశ్వరరావు, నాయకులు కల్లూరి పెద్ద ఆంజనేయులు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం

### లక్ష ఆస్తి నష్టం



పుల్లలచెరువు, మేజర్ న్యూస్: విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ తో మంటలు చెలరేగి పూరిల్లు, ఇంటి సామగ్రి పూర్తిగా దగ్ధమైంది. ఈ సంఘటన మండలంలోని తెల్లగట్ల గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. బాధిత కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం పుల్లలచెరువు మండలం తెల్లగట్ల గ్రామం ఎస్సీపాలెంకు చెందిన పేరిపోగు ఆనందం భార్య, పిల్లలతో కలిసి 30 ఏళ్లుగా పూరి గుడిసెలో నివాసం ఉంటున్నాడు. ఆనందం అతని భార్య కూలిపనులు చేస్తూ జీవనం సాగిస్తోంది.సోమవారం కూలీ పనులకు పోయి వచ్చిన వారు ఇంటి బయట కూర్చుని ఉండగా ఒక్కసారిగా ఇంట్లో నుంచి మంటలు వస్తున్నాయని గమనించి ఇరుగు పొరుగు వారు వచ్చి ఆర్పే ప్రయత్నం చేసినా ఫలితం లేకుండా పోయింది. దీంతో ఇంట్లోని టీవీ,బట్టలు, వంట సామగ్రి, బియ్యం బస్తాలు,పదివేలు నగదు, రెండు బంగారు జోడ్లు బుట్టలతో సహా సుమారు ఒక లక్ష విలువైన వస్తువులు కాలి బూడిదయ్యాయి అని వారు తెలిపారు. ఇంకా పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజలకు గౌరవం,గుర్తింపు

- **జిల్లా కలెక్టర్ రాజాబాబు**






సూర్య ప్రతినిధి మార్కాపురం, మేజర్‌న్యూస్: పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజలకు గౌరవం, గుర్తింపు లభిస్తుందని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు సూచించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ జిల్లా అభివృద్ధిలోనూ భాగస్వాములు కావాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. సోమవారం మార్కాపురం మండలం తిప్పాయపాలెంలో నిర్వహించిన స్వచ్ఛ సంక్రాంతి – వికసిత్ భారత్ జీ రామ్ జీ గ్రామసభలో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. మార్కాపురం జిల్లా ఏర్పడిన అనంతరం నియోజకవర్గస్థాయిలో ముందుగా తమ గ్రామంలోనే గ్రామసభ నిర్వహించేందుకు విచ్చేసిన కలెక్టర్, ఎమ్మెల్యే, పలువురు జిల్లాస్థాయి అధికారులకు పూలవర్షం కురిపిస్తూ డప్పు వాయిద్యాలతో గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. గ్రామసభను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ పరిశుభ్రతపై ప్రజలకు మరింత అవగాహన కల్పించేలా, ః వికసిత్ భారత్ – జీ రామ్ జీ చట్టం ః కింద గ్రామస్థాయిలో చేపట్టే అభివృద్ధి పనులను తెలియజేసేలా ఈ గ్రామసభను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పరిసరాల శుభ్రతపై ప్రతినెలా ఒక ప్రత్యేక ఇతివృత్తంతో కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెలలో స్వచ్ఛ సంక్రాంతి పేరుతో విస్తృతస్థాయిలో కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే పరిసరాల స్వచ్ఛత, ప్రాంతాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ దిశగా అందరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల మద్దతు, సహకారంతో ప్రత్యేక జిల్లాను సాధించుకున్నామన్నారు. తనకు లభించిన పునర్జన్మను ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం ద్వారా సార్ధకం చేసుకుంటానని ప్రకటించారు. ఈ ఏడాదిన్నర కాలంలోనే నియోజకవర్గంలో 119 కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు నిర్మించినట్లు చెప్పారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లాస్థాయి హాస్పిటల్‌కు పెంచామన్నారు. గ్రామాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. వ్యర్థాల నిర్వహణ, పారిశుధ్యము, రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్ గా అభివృద్ధి చేయడం ద్వారా రైతులను కోటే శ్వరులను చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటు న్నట్లు వివరించారు. స్థానికంగానూ ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు మార్కాపురం జిల్లాలో విస్తారంగా భూములు అందుబాటులో ఉన్నాయన్నారు. సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక జిల్లా కావాలని ఆకాంక్షంచామని, అదే స్ఫూర్తితో ఆశయాల సాధనకు ప్రజలందరూ సహకరించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.



## రూ.4 కోట్లతో బాలుర వసతి గృహానికి శంకుస్థాపన

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: ఐటీడీఏ ప్రాజెక్ట్ పరిధిలో పట్టణానికి సమీపంలోని వేగినాటి కోటయ్య నగర్ వద్ద రూ.4 కోట్లతో మంజూరైన ఏపీ గిరిజన సంక్షమ గురుకుల జూనియర్ బాలుర కళాశాల,వసతి గృహం నూతన భవనాలకు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు కొబ్బరికాయ కొట్టి సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఎక్కువగా ఉన్న చెంచు,గిరిజన విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవటంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా వారికి అన్ని వసతులు కల్పించి ఉజ్వల భవిష్యత్ అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గిరిజన ప్రజల సంక్షమానికి పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం నుంచి గిరిజన విద్యార్థులకు అన్ని విధాలా అండగా ఉంటామని ఎరిక్షన్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో బండారు శ్రీనివాసులు,గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పెద్దిరాజు,ఏఎంసీ చైర్మన్ చేకూరి సుబ్బారావు,మండల టిడిపి కన్వీనర్లు చిట్యాల వెంగళరెడ్డి,పోట్ల గోవిందు,రాష్ట్ర ఎస్టీ కార్పొరేషన్ డైరెక్టర్ సేవ్యా నాయక్,నాయకులు మంత్రు నాయక్,తోట మహేష్ నాయుడు, వేగినాటి శ్రీనివాస్,కొత్తమాసు సుబ్రహ్మణ్యం,కంచర్ల సత్యనారాయణ గౌడ్, బివి సుబ్బారెడ్డి,కేసనపల్లి మల్లికార్జున,చిదేళ్ళ నాగేశ్వరరావు,కందుల నారాయణరెడ్డి, వెంకట కోటయ్య,మస్తాన్ వలి,కాకర్ల కోటయ్య,మెడబలిమి అచ్యుత రావు, మేడగం సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బాలుర హాస్టల్‌ను తనిఖీ చేసిన జిల్లా సాంఘిక సంక్షమ అధికారి



పెద్దారవీడు, మేజర్‌న్యూస్: జిల్లా సాంఘిక సంక్షమ అధికారి ఎన్.లక్ష్మనాయక్ సోమవారం రాత్రి పెద్దారవీడు మండలం వైడీపాడులోని ప్రభుత్వ సాంఘిక సంక్షమ బాలుర హాస్టల్ ను తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ః వన్ ఆఫీసర్ – వన్ ఇన్స్టిట్యూట్ ః కార్యక్రమంలో భాగంగా ఈ హాస్టలును సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి హాస్టల్లోని సౌకర్యాలపై ఆరా తీశారు. హాస్టల్లో మొత్తం 120 / 120 విద్యార్థులు ఉన్నట్లు ఆయన తెలిపారు. హాస్టల్లోని సౌకర్యాలను పరిశీలించి విద్యార్థులతో కలసి భోజనం చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాలు అందుతుండటంపై లక్ష్మనాయక్ సంతృప్తి వ్యక్తం చేశారు. పదో తరగతి విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకొని మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రణాళికా బద్ధంగా పరీక్షలకు సన్నద్ధం కావాలని ఆయన సూచించారు.

## ప్రారంభమైన మండల రెవెన్యూ క్లినిక్‌లు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మండల రెవెన్యూ క్లినిక్ లు సోమవారం బాపట్ల జిల్లా కలెక్టర్ వారి ఉత్తర్వుల మేర కు భట్టిప్రోలు మండల రెవెన్యూ కార్యా లయం నందు తహసిల్దారు ఎం శ్రీనివా సరావు అధ్యక్షతన నిర్వహించడం జరిగి ంది. ముఖ్యఅతిథిగా రేపల్లె ఆర్డిఓ రామలక్ష్మ పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి తహసిల్దారు మాట్లాడుతూ రికార్డుల నందుగల నిషేధిత జాబితా నందు సవరణ చేసుకునేందుకు వీలుంటుంది అన్నారు. నాలుగో విడత రీ సర్వే గ్రామాల పురోగతిని గురించి వివరించారు. వెబ్ ల్యాండ్ నందు గతంలో జరిగిన అవకతవకలు సర్వే ప్రకారం సరిచేసుకునే విధానం గురించి రీ సర్వే జరిగిన గ్రామాల ఖాతా,ఫోటో మార్పులు చేర్పులు గురించి ఈ కార్యక్రమంలో తహసిల్దారు క్షణ్ణంగా వివరించారు. పలువురు రైతులు ఇచ్చిన అర్జీలను ఆర్డిఓ రామలక్ష్మ పరిశీలించారు. పలువురు రైతులు పలు అర్జీలను ఆర్డీవోకు అందించారు. ముందుగా వీఆర్వోల వద్దనున్న రికార్డులను ఆర్డిఓ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ అనగాని శాంత లక్ష్మ, ఎంపీడీవో ఎస్ వెంకటరమణ, సీనియర్ సహాయకులు గుడిమెళ్ళ లక్ష్మ ప్రసన్న, జూనియర్ సహాయకులు శ్రీనివాసరావు,ఇన్చార్జ్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ మంద్రు జక్రయ్య,మండల వ్యవసాయ అధికారి బి బ్రహ్మారెడ్డి,ఏపీఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ,గృహ నిర్మాణ ఏఈ రావూరి సౌమ్య రేవతి,మండల పరిధిలోని విలేజి రెవెన్యూ అధికారులు,వీఆర్ఏలు పాల్గొన్నారు.



## వివాహ రిసెప్షన్‌లో టిడిపి నాయకులు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలంపాడుకు చెందిన మండల టిడిపి నాయకులు ఆర్..వలి సోదరుడు ఖాశింపీరా కుమార్తె వివాహం సందర్భంగా సోమవారం పామూరు అనిల్ గార్డెన్స్ నందు జరిగిన వివాహవేడుకల్లో మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు,టిడిపి జనసేన బిజెపి నాయకులు,అభిమానులు పాల్గొని వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# గోరంట్ల రవికుమార్‌కు శుభాకాంక్షలు వెల్లువ



ఒంగోలు, మేజర్‌న్యూస్: శ్రీహర్షిణి విద్యా సంస్థల అధినేత గోరంట్ల రవికుమార్‌కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే అత్యున్నత గౌరవంగా గుర్తింపు పొందిన జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ అవుట్ స్టాండింగ్ బిజినెస్ ఎంటర్ప్రెనర్ అవార్డు లభించడం పట్ల శ్రీహర్షిణి ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ మహిళా కళాశాల అధ్యాపకులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. సామాజిక సేవ, నాయకత్వ అభివృద్ధి, సామాజిక సమస్యలపై అధ్యయనం చేసి వాటికి పరిష్కార మార్గాలు సూచించడం, మోడల్ సిటిజన్షిప్, యువత చైతన్యం వంటి రంగాల్లో విశిష్ట సేవలు అందించిన ఉత్తమ వ్యక్తిత్వాలను ఈ ప్రతిష్ఠాత్మక అవార్డుకు ఎంపిక చేస్తారు. భారతదేశాన్ని 28 జోన్లుగా విభజించి, ప్రతి జోన్ నుండి ఉత్తమ వ్యక్తిత్వాలకు జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ ఈ అవార్డును అందిస్తుంది. ఇండియాలోని జోన్‌ఉ26 (ఆంధ్రప్రదేశ్) నుండి శ్రీహర్షిణి విద్యా సంస్థల అధినేత అయిన గోరంట్ల రవికుమార్ ఈ అవార్డుకు ఎంపిక కావడం సంస్థకే కాకుండా జిల్లాకే గర్వకారణంగా నిలిచింది. విజయవాడలో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు శ్రీ గోరంట్ల రవికుమార్ గారికి ఈ అవార్డును అధికారికంగా ప్రదానం చేశారు. అవార్డు రావడంపై రవి కుమార్ హర్షం వ్యక్తం చేశారు. డీన్ దాడి ఆంజనేయులు మాట్లాడుతూ ఈ అవార్డు శ్రీ హర్షిణి విద్యా సంస్థల ప్రతిష్ఠను మరింత పెంచిందని తెలిపారు. గోరంట్ల రవికుమార్ గారి సేవాభావం అనేక యువతకు ఆదర్శప్రాయమని ప్రశంసించారు. ఈ సందర్భంగా శ్రీహర్షిణి విద్యా సంస్థల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేశారు.



## యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన

దర్శి, మేజర్‌న్యూస్: పి.యమ్.ఆర్. వి.వై. రబీ 2025–26 క్రింద రబీ పంటలలో మేలైన యాజమాన్య పద్ధతులు,జీవన ఎరువుల ప్రయోజనాల పై బొట్లపాలెం రైతు సేవా కేంద్రశీ పరిధిలో 30 మంది రైతులకు పూర్వ అభ్యాస గుర్తింపు శిక్షణా కార్యక్రమం జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో పీఎం ఆర్ వి వి డీపీఆర్ –2025–26 పథకంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దర్శి మండల వ్యవసాయాధికారి రాధ ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించుటకు గల ప్రాముఖ్యత, ఆవశ్యకత, రైతులు సాగు చేసిన పంటల వివరాలు గురించి మాట్లాడారు. జిల్లా వ్యవసాయ అధికారి ఏ. శైలజ రాణి , జీవన ఎరువుల వాడకం వలన కలిగే ఉపయోగాల గురించి వివరించారు.. వి. శాస్త్ర వేత్త డా. టి. వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ వరి ,కంది, పొగాకు, మొక్కజొన్న పంటలో వచ్చే పురుగులు తెగుళ్ళ నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి తెలిపారు. అనంతరం రబీ పంటల తెలుగు లిటరేచర్ కరదీపికలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బొట్లపాలెం వి.ఎ.ఎ. శంకర్, రైతులు పాల్గొన్నారు.